
టాప్ న్యూస్

## డీలిమిటేషన్‌పై ప్రశ్నించకుంటే మనల్ని చరిత్ర క్షమించదు
- అందరూ ఏకమవ్వాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




05

## రుణమాఫీ పూర్తయింది
- ఇచ్చిన హామీ మేరకు చేశాం
- 2 లక్షల పైనవి చేయం
- అసెంబ్లీలో మంత్రి తుమ్మల ప్రకటన
- వాకౌట్ చేసిన బీఆర్ఎస్



05

## డీలిమిటేషన్ పై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు
- పిల్ల పుట్టకముందే కుల్ల కుట్టినట్లు ఉంది
- ఎంపీ ఈటెల రాజేందర్



05


తెలుగు

Follow: @ANNTELUGU

23-03-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 111 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

## సౌత్ పోరాటానికి కేంద్రం తగ్గుతుందా?

డీ లిమిటేషన్ పై సౌత్ స్టేట్స్ ఢీ అంటున్నాయి. జనాభా ప్రాతిపదికన చేయాలనుకుంటే పాతికేళ్ళు వాయిదావేయాలని, లేదా రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకుని సంఖ్య పెంచకుండా పునర్విభజన చేయాలన్న డిమాండ్లు అఖిలపక్షం వినిపిస్తోంది. ఇలా కాకుండా విభజన జరిగితే దక్షిణాది నామమాత్రమై ఉత్తరాది పెత్తనమే అన్నింటా సాగుతుంది.

- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్

ఎడిటోరియల్ పేజీ 4లో




# ఏకమైన సౌత్

## పాతపద్ధతిలోనే పునర్విభజన చేయాలి
## కేంద్రం ప్రతిపాదనలు అంగీకరించం
### సౌత్ రాష్ట్రాలకు అన్యాయం చేసేలా ప్రతిపాదనలు

స్వదేశంలో రాజకీయ అధికారం కోల్పోతున్నాం.. గళమెత్తిన దక్షిణాది

డీలిమిటేషన్‌పై డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం

హాజరైన ముఖ్యమంత్రులు రేవంత్, పినరయి విజయన్, భగవంత్

తెలంగాణ నుండి టీపీసీసీ చీఫ్ మహేష్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు

తర్వాత భేటీ హైదరాబాద్ లోనే

**మహా నెట్ వర్క్:** దక్షిణాది ఏకమైంది. డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా పిడికిలి బిగించింది. ప్రస్తుత జనాభా ప్రకారం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు. ఈ అంశంపై కేంద్రం ప్రకటనలు గందరగోళానికి తావిచ్చేలా ఉన్నాయని సీఎం స్టాలిన్ అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో జరుగుతున్న అఖిలపక్ష సమావేశంలో సీఎం స్టాలిన్ ఈ మేరకు మాట్లాడారు.

మిగతా 2లో

## లోక్ సభ సీట్లు పెంచవద్దు
- రాష్ట్రాల్లో అంతర్గత డీ లిమిటేషన్ చేపట్టాలి
- కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ వ్యతిరేకిస్తున్నాం
- చెన్నై అఖిలపక్ష భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

## జనాభా ప్రకారం డీలిమిటేషన్‌తో ఎంతో నష్టం- స్టాలిన్, తమిళనాడు సీఎం

'2026లో జరిగే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై నిర్వహిస్తున్న ఈ సమావేశం చరిత్రలో నిలిచిపోతుంది. ప్రస్తుత జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే నష్టం. అందుకే దీనిని వ్యతిరేకించాలి. పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గితే, అభిప్రాయాలు వ్యక్తంచేసే బలం తగ్గుతుంది. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడటమే కాకుండా సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈపరిణామాలతో స్వదేశంలో మనం రాజకీయ అధికారం కోల్పోయిన పౌరులుగా మిగిలిపోవాల్సి వస్తుంది. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలని మనం డిమాండ్ చేస్తున్నాం' అని స్టాలిన్ తెలిపారు.




## డీలిమిటేషన్‌ను ఒప్పుకునేదే లేదు

"దక్షిణాదిని సెకండరీ సిటిజన్లుగా ఉత్తరాది మారుస్తుంది. జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌ను ఒప్పుకునేది లేదని భేటీలో నిర్ణయం తీసుకున్నాం. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిగతా రాష్ట్రాలపై ఆధిపత్యం చలాయిస్తాయి. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం. దక్షిణాది రాష్ట్రాలు, పంజాబ్ ఏకమై కేంద్ర ప్రతిపాదనను వ్యతిరేకించాలి. ప్రోరేట్ ఫార్ములాను కూడా అంగీకరించం. లోక్‌సభ సీట్లు మరో 25 ఏళ్ల పాటు పెంచకూడదు. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. తాజా జనాభా లెక్కల మేరకు లోక్‌సభ సీట్ల సరిహద్దులు మార్చాలి. రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్య పెంచాలి. ప్రతి రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి."

- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి



## ఐపీఎల్ ఆరంభ వేడుకలు
# అదుర్స్






ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఘనంగా ఆరంభమైంది. ఈడెన్ గార్డెన్ వేదికగా ప్రారంభోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వర్షం ముప్పు తొలగడంతో ఎటువంటి ఆటంకం లేకుండా ఓపెనింగ్ వేడుకలు జరిగాయి. బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ చేతుల మీదుగా ఐపీఎల్ ఆరంభ వేడుకలు మొదలయ్యాయి. అనంతరం ప్రముఖ సింగర్ శ్రేయా ఘోషల్ తన పాటలతో అభిమానులను అలరించింది. ఈ క్రమంలో పుష్ప 2 సినిమాలోని 'సూసేకి అగ్గిరవ్వ మాదిరే ఉంటాడే నా సామీ' సాంగ్ ను శ్రేయా ఘోషల్ పాడటం విశేషం. హిందీలో ఆరంభించి.. తెలుగులో కూడా పాడుతుంది. తన పాటలతో ఐపీఎల్ 10 జట్లను శ్రేయా ఘోషల్ ఇంట్రడ్యూస్ చేసింది. వందేమాతరం గీతాలాపనతో తన ప్రదర్శను శ్రేయా ఘోషల్ ముగించింది. అనంతరం దిశా పటానీ తన డ్యాన్స్ తో అభిమానులను మంత్ర ముగ్దులను చేసింది. ఆ వెంటనే పంజాబీ సింగర్ కరణ్ ఔజ్లా తన పాప్ సాంగ్స్ తో ఫ్యాన్స్ ను ఉర్రూతలూగించాడు.

## రాయల్ ఛాలెంజర్స్ ఫస్ట్ విక్టరీ
రఫ్ఫాడించిన విరాట్ కోహ్లీ, సాల్ట్
ఖంగుతిన్న కోల్ కతా నైట్ రైడర్స్

వివరాలు 8లో



తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..
## నా లైఫ్ స్టైల్ వేరు
### అసెంబ్లీ వేదికగా పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క సెటైర్లు

ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామా అని సవాల్

సన్న వడ్లకు రూ. 1200 కోట్ల బోనస్ ఇచ్చామని వెల్లడి

వివరాలు 2లో

## రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తాం
### రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్ దే

పేదల ఇండ్లను కూల్చేస్తుంటే.. కేసీఆర్ అన్నా రావే అంటున్నరు

నన్ను ఓడగొట్టి ఇంట్ల కూర్చోబెట్టిండ్రు కదా.. నేను ఎక్కడికి రావాలె?

..రామగుండం నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

**సిద్దిపేట, మహా:** రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మసాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి.

మిగతా 2లో



## కేసీఆర్ పగటి కలలు మానుకోవాలి
### అమావాస్య చంద్రుడిలా ఫాం హౌస్ నుంచి బయటికొచ్చిన ప్రతిసారి ప్రగల్భాలు

మీరు బీజేపీతో జతకట్టినా మళ్లీ అధికారం కాంగ్రెస్‌దే

కేసీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్

**మహా:** కేసిఆర్ పగటి కలలు మానుకోవాలని, అమావాస్య చంద్రుడిలా ఫాం హౌస్ నుంచి బయటికొచ్చిన ప్రతిసారి ప్రగల్భాలు పలకడం కేసిఆర్ కి అలవాటుగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో మాదే అధికారం అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ భగ్గుమన్నారు.

మిగతా 5లో









# ఏకమైన సౌత్

## పాతపద్ధతిలోనే పునర్విభజన చేయాలి
## కేంద్రం ప్రతిపాదనలు అంగీకరించం
### సౌత్ రాష్ట్రాలకు అన్యాయం చేసేలా ప్రతిపాదనలు

స్వదేశంలో రాజకీయ అధికారం కోల్పేతున్నాం.. గళమెత్తిన దక్షిణాది
డీలిమిటేషన్‌పై డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం
హాజరైన ముఖ్యమంత్రులు రేవంత్, పినరయి విజయన్, భగవంత్
తెలంగాణ నుండి టీపీసీసీ చీఫ్ మహేష్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు
తర్వాత భేటీ హైదరాబాద్ లోనే

## తర్వాత సమావేశం హైదరాబాద్‌లోనే...

ఈ సమావేశంలో 2026లో జరిగే డీమిలిటేషన్ ప్రక్రియలో పారదర్శకత కానీ స్పష్టత కానీ లేదని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ ఓ తీర్మానం ఆమోదించారు. మెరుగైన పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక భవిష్యత్తు కాపాడేందుకు చొరవ తీసుకున్నందుకు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌ను జేఏసీ ప్రశంసించింది. డీలిమిటేషన్‌పై జేఏసీ తదుపరి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమిళనాడు సీఎం స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై జరుగుతున్న ఈ సమావేశానికి 5రాష్ట్రాలకు చెందిన 14మంది ప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌గౌడ్, బీఆర్ఎస్ నుంచి కేటీఆర్, వినోద్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. కేరళ సీఎం పినరయి విజయన్, పంజాబ్ సీఎం భగవంత్ సింగ్‌మాన్, అకాలీదళ్ ప్రతినిధులు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పాల్గొన్నారు. జేఏసీ సమావేశానికి టీఎంసీని ఆహ్వానించినప్పటికీ ఆ పార్టీ ప్రతినిధులు హాజరుకాలేదు.

### అలా జరిగితే మనకు డేంజర్ బెల్..
**- కేరళ సీఎం పినరయి విజయన్**



లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన వేలాడుతున్న కత్తి లాంటిదని కేరళ సీఎం పినరయి విజయన్ అన్నారు. ఈ అంశంపై రాష్ట్రాలను సంప్రదించకుండా కేంద్రప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు వెళ్తోందని ఆరోపించారు. అలా జరిగితే మనకు డేంజర్ బెల్ లాంటిదేనని పేర్కొన్నారు. పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధ్యం తగ్గితే ఆర్థికంగా, రాజకీయంగా నష్టం తప్పదని కేరళ సీఎం విజయన్ అన్నారు. ఈ విషయాన్ని మనం ఎన్నటికీ అనుమతించకూడదని అన్నారు.

### డీలిమిటేషన్ కోసం పోరాడతాం
**- డీఎంకే ఎంపీ కనిమొళి**



భేటీ తర్వాత సమావేశం వివరాలను డీఎంకే ఎంపీ కనిమొళి వివరించారు. 'దేశ రాజకీయ యవనికపై చారిత్రక పరిణామం ఇది. దేశవ్యాప్తంగా అద్భుతమైన స్పందన లభించింది. అనేక మంది నేతలు, ముఖ్యమంత్రులు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ పార్టీల నేతలు మద్దతు ఇచ్చారు. మా సీఎం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. వారంతా తమ సంఘీభావం తెలిపేందుకు ఒకే వేదికపైకి వచ్చారు. ముఖ్యమైన డీలిమిటేషన్‌పై వారు తమ ఆందోళనలు వ్యక్తంచేశారు. పారదర్శక డీలిమిటేషన్ కోసం పోరాడాలనే ఏకాభిప్రాయానికి వచ్చాం' అని కనిమొళి తెలిపారు.

## లోక్ సభ సీట్లు పెంచవద్దు
### రాష్ట్రాల్లో అంతర్గత డీ లిమిటేషన్ చేపట్టాలి
### కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ వ్యతిరేకిస్తున్నాం
### చెన్నై అఖిలపక్ష భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మహా నెట్ వర్క్:** లోక్‌సభ సీట్లు పెంచవద్దని, రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. చెన్నైలో డీలిమిటేషన్‌పై డీఎంకే నేతృత్వంలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన పార్టీలకతీతంగా అఖిలపక్ష భేటీ జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవని స్పష్టం చేశారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధి సాధించామని సీఎం రేవంత్ తెలిపారు. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించామన్నారు. మౌలిక సౌకర్యాల కల్పన, ఉపాధి కల్పనలో వృద్ధి సాధించామని వివరించారు. సుపరిపాలనతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా, తక్కువ మొత్తం పొందుతున్నామని అసహనం వ్యక్తం చేశారు. 'తమిళనాడు రూపాయి చెల్లిస్తే కేవలం 26 పైసలు పొందుతోంది. కర్ణాటక రూపాయికి 16 పైసలు, తెలంగాణ 42 పైసలు, కేరళ 49 పైసలు పొందుతోంది. బిహార్ మాత్రం రూపాయికి ఆరు రూపాయల 6 పైసలు పొందుతోంది. యూపీ రూపాయికి రూ.2.03, మధ్యప్రదేశ్ రూ.1.73 పొందుతోంది. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాం. రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం. పారదర్శకంగా లేని డీలిమిటేషన్‌పై బీజేపీని కట్టడి చేయాల్సి ఉంది.' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### దక్షిణాది వాయిస్ కోల్పోతుంది

1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. డీలిమిటేషన్ రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుందన్నారు. 2001లోనూ వాజ్‌పేయూ హయాంలో సీట్లు పెంచకుండా డీలిమిటేషన్ చేశారని గుర్తు చేశారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా డీలిమిటేషన్ చేపట్టాలని పేర్కొన్నారు. జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవని సీఎం స్పష్టంగా చెప్పారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేపడితే దక్షిణాది రాజకీయ వాణి కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తాం



(మొదటి పేజీ తరువాయి)

అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఎపిలో ఒంటరిగా పోటీచేస్తే బాబు అధికారంలోకి వచ్చేవాడు కాదన్నారు.

**తెలంగాణకు ప్రధాన శత్రువే కాంగ్రెస్**

తెలంగాణకు ప్రధాన శత్రువే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణను ఆంధ్రలో కలపడం నుంచి, 1969లో వందలాది మంది బిడ్డలను పొట్టన పెట్టుకున్నారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు దశాబ్దాల కాలంగా జరిగిన అన్యాయాలను వివరించారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను మొదటినుంచీ కనీస స్థాయిలో ప్రతిఘటించలేని నాటి నాయకత్వం ఎంతో నష్టం చేసిందని అన్నారు. వాళ్ల తెలివి తక్కువ తనం చూసి, ఉద్యమ కాలంలో తాను వాళ్లను దద్దమ్మలు, సన్నాసులు అని తెలంగాణ సమాజం తరపున అన్నాను తప్పితే.. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద కోపం ఎందుకు ఉంటుంది..? అని అన్నారు. పోయిన ఏడాది ఇదే రోజు నిండు కుండల్లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులు నేడు ఎందుకు ఎండిపోయాయి.. ఇందుకు కారణం ఎవరు..? అనే విషయాన్ని సభ్యసమాజానికి తెలియజేసేందుకు చందర్ అధ్వర్యంలో పాదయాత్ర చేయడం అభినందనీయమని కేసీఆర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలం నుంచీ నేటి దాకా పలు సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను కేసీఆర్ సమావేశంలో వివరించారు.

**కత్తి ఒకరికి ఇచ్చి యుద్ధం చేయమంటే ఎలా?**


పల్లెల నుంచి హైదరాబాద్ వంటి పట్టణాలకు బతకడానికి వచ్చిన పేదలకు నాటి ప్రభుత్వం అండగా నిలిచిందని, కానీ ఇప్పుడున్న ప్రభుత్వం వాళ్ల ఇండ్లను కూల్చివేస్తున్నదని కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గోరటి వెంకన్న లాంటి కవులు రాసిన 'గల్లీ చిన్నది.. గరీబోళ్ల కథ పెద్దది' వంటి పాటల స్ఫూర్తితో, పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను హైడ్రా పేరుతో కూల్చేస్తుంటే.. కేసీఆర్ అన్నా ఎక్కడున్నావు రావే... రావే... అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ నన్ను ఓడగొట్టి ఇంట్ల కూర్చోబెట్టిండ్రు కదా.. నేను ఎక్కడికి రావాలె? కత్తి ఒకనికి ఇచ్చి యుద్ధం ఒకరిని చేయమంటే ఎట్లా అయితది?' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో పదేళ్లపాటు ప్రశాంతంగా బతికామని తెలంగాణ సమాజం భావిస్తున్నదని, ఇప్పుడు తిరిగి మళ్లీ పాదయాత్రలు, ధర్నాలు, కొట్లాటలు మొదలయ్యాయని చెప్పారు. 'తెలంగాణకు ఎప్పుడు ఇగ ఇదే లొల్లా..? ప్రశాంతంగా బతుకొద్దా..? తెలంగాణ సమాజం ఇకనైనా తెలివిగా ఆలోచన చేయాలి' అని సూచించారు. పాదయాత్రలు కాదు మనసుతో యాత్రలు చేయాలని, బుర్రతో ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణను పాడు చేసుకునే ఆలోచనలు కాకుండా మన భవిష్యత్తు తరాలను మరింతగా బాగు చేసుకునే దిశగా ఆలోచన చేయాలన్నారు.

**తెలంగాణ యువత అప్రమత్తంగా ఉండాలి**

తెలంగాణ సంపద మీద గుంటనక్కలు మాదిరి కన్నేసి ఉన్నారని.. రాష్ట్రాన్ని ఆగం చేయడానికి కొందరు రెడీగా ఉంటారని కేసీఆర్ అన్నారు. వీరి పట్ల తెలంగాణ యువత అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు తెలంగాణను ఆగం చేసి కుట్రలను పసిగట్టి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఒక పొరపాటు జరిగితే జీవితకాలం దుఃఖపడాల్సి వస్తదని, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను, ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలను గెలిపిస్తే ఏకానా కూడా పని కాలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రతినిధులను పార్లమెంటుకు పంపిస్తే కొట్లాడి హక్కులు కాపాడుకుందుము కదా అని చెప్పారు.

## రైతులను మోసం చేస్తే పుట్టగతులుండవ్
### ప్రభుత్వాలను మార్చే సత్తా రైతులకుంది

**ఓటుబ్యాంకు రాజకీయాలను పక్కనపెట్టి రైతులను ఆదుకుందాం**
**రైతులే ఉత్పత్తి సంఘాలుగా ఏర్పడి అధిక లాభాలు పొందేలా చేద్దాం**
**అధిక జనసాంద్రత పత్తిసాగు విధానాన్ని ప్రోత్సహిద్దాం**
**జమ్మికుంటలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**



**మహా :** లేనిపోని హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా రైతులను మోసం చేసే రాజకీయ పార్టీలకు పుట్టగతులుండవని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డ చరిత్ర లేదన్నారు. రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలను మార్చివేయగలరని, ఓటు బ్యాంకు రాజకీయాలను పక్కనపెట్టి రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం కేంద్ర, రాష్ట్రాలపైనా ఉందన్నారు. రైతులే ఉత్పత్తిదారులుగా మారి సంఘాలుగా ఏర్పడాల్సిన అవసరం ఉందన్న మంత్రి ఈ విషయంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ పీవో వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర వ్యవసాయశాఖ, జౌళిశాఖ సహాకారంతో కేవీకే ఆధ్వర్యంలో జమ్మికుంటలో శనివారం ఏర్పాటు చేసిన "అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగుపై కిసాన్ మేళా" కార్యక్రమంలో బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు అందిస్తున్న సేవలను మంత్రి ప్రశంసించారు. తెలంగాణలో 43 లక్షల76వేల 043 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని, కరీంనగర్ జిల్లాలో 44 వేల 675 ఎకరాల్లో సాగవుతోందన్నారు. పాత పద్ధతిలో పత్తి సాగు చేయడం రైతులకు భారమైందని, అకాల వర్షాలు, గులాబీ పురుగు దాడి...పెట్టుబడి ఖర్చులు పెరిగి అప్పలపాలు వంటి అంశాలతో రైతులు పత్తి పంట వేయడానికి వెనుకాడుతున్నారన్నారు. దీని వల్ల వస్త్ర పరిశ్రమ దెబ్బ తినే ప్రమాదముందన్నారు. పాత పద్ధతితో ఎకరాకు 5,555 నుండి 7,400 వరకు పత్తి మొక్కల సాగు చేయగలుగుతున్నామని, అలాగే పంట కాల వ్యవధి 180 రోజులు, రెండో పంటకు అవకాశం కూడా లేదన్నారు. మిషన్ల ద్వారా పత్తిని తీసే అవకాశం లేదని, కూలీలతో 3 నుండి 4 సార్లు పత్తి తీయించాల్సి రావడంతో సాగు వ్యయంలో 25 శాతం కూలీలకే చెల్లించాల్సి వస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అధిక సాంద్రత పద్ధతితో నూతన పత్తి విధాన సాగు చేయడంవల్ల రైతులకు ఎంతో మేలు చేస్తున్నారని, ఈ పద్ధతిలో ఒక్కో ఎకరాకు 14 వేల నుండి 29 వేలకుపైగా పత్తి మొక్కలు వచ్చేలా విత్తుకోవచ్చన్నారు. ఎకరాకు 10నుండి12 క్వింటాళ్ల దిగుబడి, పత్తిని ఒకేసారి తీసుకోవచ్చు. మెషిన్ ద్వారా పత్తిని తీసే అంశంపై పరిశోధనలు కొలిక్కి వస్తోందన్నారు. 150 రోజుల్లోనే పంట చేతికొస్తుంది. ప్రత్యామ్నాయంగా రెండో పంట వేసుకునే అవకాశం ఉంది. తద్వారా భూసారం పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భూసార కార్డులిస్తోందని పేర్కొన్నారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం గతేడాది 105 మంది రైతులతో 208 ఎకరాల్లో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేయడం ద్వారా ఒక్కో రైతుకు ఎకరాకు 3,500 నుండి 4,500 రూపాయల ప్రోత్సాహాన్ని మోదీ ప్రభుత్వమే నేరుగా అందిస్తోందని, ఈ ఏడాది 260 మంది రైతులతో 508 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వీరి ఖాతాల్లో 13 లక్షల రూపాయలు జమకానున్నాయని మంత్రి పేర్కొన్నారు. రైతులను ఓటు బ్యాంకు రాజకీయాలుగా చూడొద్దని, అలా చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. కేంద్ర, రాష్ట్రాలు సంయుక్తంగా రైతు ప్రయోజనాలు అంతిమంగా పనిచేయాలి తప్ప లేనిపోని హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తే ఏ రాజకీయ పార్టీకి కూడా పుట్టగతులుండవన్నారు.

## తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు.. నా లైఫ్ స్టైల్ వేరు

### అసెంబ్లీ వేదికగా పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క సెటైర్లు
ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామా అని సవాల్
సన్న వడ్లకు రూ. 1200 కోట్ల బోనస్ ఇచ్చామని వెల్లడి



**మహా :** అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క చెప్పారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవన్నారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు.

**వరి వేస్తే ఉరి అనలేదా..**

హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లుందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ. 1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

### నేను ఉండేది అక్కడే..

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటున్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చిచెప్పారు. తమ ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ధ్వాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు

తెలుగు

# మహా పత్రిక

03

ఆదివారం, హైదరాబాద్ | 23-03-2025 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM


# చెన్నైలో మాఫియా ముఠా సమావేశం

## రేవంత్ రెడ్డి, కేటీఆర్ అనుకొనే హాజరయ్యారు

**కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలు గుర్తించాలి.. ప్రజల దృష్టిని మరల్చేందుకే పునర్విభజన అంశం**

**కేసుల నుండి తప్పించుకోవడానికి కాంగ్రెస్ చెప్పినట్లుగా బీఆర్ఎస్ చేస్తోంది: బండి సంజయ్**



**మహా :** చెన్నైలో జరిగిన మాఫియా ముఠా సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అనుకునే హాజరయ్యాయని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేననే విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ సమావేశంలో పాల్గొన్న పార్టీలన్నీ అవినీతికి పాల్పడ్డవేనని, పలు కుంభకోణాల్లో ఇరుక్కుపోయాయని అన్నారు. పలు కేసులకు సంబంధించి కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క నోటీసు కూడా ఇవ్వలేదని, కనీసం వారిని ముట్టుకునే ప్రయత్నం కూడా చేయడం లేదని ఆయన అన్నారు. డీఎంకే నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ వెళ్లాయని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయని మండిపడ్డారు.

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పటి వరకు ప్రక్రియ ప్రారంభం కాలేదని, నియమ నిబంధనలు రూపొందించలేదని, అయినప్పటికీ ఆరు గ్యారెంటీల హామీల నుండి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా ప్రజల దృష్టిని మరల్చేందుకు నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ కేసుల నుండి తప్పించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టు చేస్తోందని అన్నారు. డీఎంకే వెయ్యి కోట్ల మద్యం కుంభకోణానికి పాల్పడిందని ఆరోపించారు. అవినీతిమయ డీఎంకేకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చేందుకు తమిళనాడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు స్టాలిన్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆ సమావేశానికి హాజరైన పార్టీలన్నీ బీజేపీని బద్నాం చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు.

**అధ్యక్ష పదవిలో లేను**

రాష్ట్ర అధ్యక్ష పదవిలో తాను లేనని బండి సంజయ్ మరోసారి స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను కేంద్ర మంత్రిగా ఉన్నానని, అయితే పార్టీ బాధ్యతలు అప్పగించినా పని చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో కొంత మంది తానే అధ్యక్షుడినని ప్రచారం చేసుకుంటున్నారని తప్పుపట్టారు. అలా చేయడం పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకమన్నారు. జాతీయ నాయకత్వం రాష్ట్ర అధ్యక్షుడు ఎవరన్న అంశంపై నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాన్ని నమ్మొద్దని సంజయ్ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

**కలలు కంటున్న కేసీఆర్**

కేసీఆర్ మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పబోతున్నారంటూ మాజీమంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ తనదైన శైలిలో తిప్పికొట్టారు. "మహారాష్ట్ర ఎన్నికల టైంలో ఇట్లనే మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సంచులు పంపి ఇట్లనే మాట్లాడారు. ఏమైంది. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఇయాళ ఫాంహౌజ్ లో గడ్డి పీకుతున్నడు. మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఇక కల్ల"అని వ్యాఖ్యానించారు. ఫాంహజ్ కూడా దాటలేని వ్యక్తి దేశ రాజకీయాలలో ఎలా చక్రం తిప్పుతారని నిలదీశారు.

# డీలిమిటేషన్ పై ప్రతిపక్షాల తీరు దారుణం

## బీజేపీని ఎదగకుండా అడ్డుకోవడమే వారి ఎజండా.. చెన్నైలో విపక్షాల భేటీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**మహా :** చెన్నైలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీని వ్యతిరేకించే పక్షాలు కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, కమ్యూనిస్టులు సమావేశమవడం ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్న చందంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విరుచుకుపడ్డారు. అసలు నియోజకవర్గాల పునర్విభజనకు అనుసరించాల్సిన విధి విధానాలు ఖరారు కానే కాలేదు, నియమ నిబంధనలు రూపొందించనే లేదు, కానీ దక్షిణాదికి అన్యాయం జరుగుతుందంటూ పార్టీలు ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. కి నియోజకవర్గాల పునర్విభజన అని చెప్తున్నప్పటికీ, వాస్తవానికి వారి ఎజెండా బీజేపీపై విషం కక్కడమేననేది స్పష్టమవుతోందన్నారు. తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో గ్యారెంటీల హామీల అమలు వైఫల్యాలతో కాంగ్రెస్, తమిళనాడులో అవినీతి కుటుంబ పాలనతో డీఎంకే తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను ఎదుర్కుంటున్నాయని, బీఆర్ఎస్ అధికారం కోల్పోయి గత పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలవలేకపోయిందని, ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనీసం పోటీ చేసే ధైర్యం కూడా చేయలేదన్నారు.

ఈ నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించి, భావోద్వేగాలు రెచ్చగొట్టేందుకు ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తీసుకువచ్చేందుకు కుట్రలు పన్నుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 లో నరేంద్ర మోదీ నేతృత్వంలో బీజేపీ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని కిషన్ రెడ్డి అన్నారు. వరుసగా మూడోసారి మోదీ అధికారంలోకి రావడమే కాదు, 15 రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా, మరో 6 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్డీఏ పక్షాలు అధికారంలో ఉన్నాయి. బీజేపీ రోజురోజుకు విస్తరిస్తూ ఉంటే, కాంగ్రెస్ కుంచించుకుపోతుందన్నారు. కేవలం 3 రాష్ట్రాల్లోనే అధికారానికి పరిమితమైందని, దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో వివిధ ఎజెండాలతో సమాజంలో అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. 2016లో జెఎన్‌యూలో తుక్డే తుక్డే గ్యాంగ్ ను ముందుపెట్టి విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నించి విఫలమైందని, ఆ తర్వాత బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ, రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవేవీ పారకపోవడంతో ఇప్పుడు డీలిమిటేషన్ కింద దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందంటూ కాంగ్రెస్ సరికొత్త కుట్రలకు తెరలేపిందన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ను ముందు పెట్టి ఉత్తరదక్షిణ భారతదేశం మధ్య విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు.

తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే, ముఖ్యమంత్రి స్టాలిన్ కుటుంబపాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందని, రూ.700 కోట్ల లిక్కర్ కుంభకోణం సహా వరుసగా స్కాములు బయటపడడం ఆ వ్యతిరేకతను మరింత పెంచుతుందని చెప్పారు. ప్రజల మధ్య భావోద్వేగాన్ని రెచ్చగొట్టేందుకు జాతీయ విద్యావిధానంలో త్రిభాషా సూత్రాన్ని చూపి, హిందీని బలవంతాన రుద్దుతున్నారని తప్పుడు కథనాన్ని తీసుకొచ్చారని, ప్రైవేటు స్కూళ్లలో ఇప్పటికే త్రిభాషా సూత్రం అమలవుతుండడంతో ప్రజలు వాస్తవం అర్థం చేసుకుంటున్నారన్నారు. దీంతో డీలిమిటేషన్ లో తమిళనాడుకు, దక్షిణాదికి అన్యాయం అవుతుందన్న మరో కృత్రిమ వాదాన్ని స్టాలిన్ సృష్టించారని, దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టు తదితర పక్షాలు తందానా అంటున్నాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే అన్న మా ఆరోపణలు నిజమని మరోసారి నిరూపితమైందన్నారు. దేశంలో ఏ ఒక్క రాష్ట్రానికి అన్యాయం జరగకుండా.. అన్ని రాష్ట్రాలను సంప్రదించి, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, ఏ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా, దేశహితమే లక్ష్యంగా డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొస్తారని కిషన్ రెడ్డి చెప్పారు. ఈ విషయాన్ని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అనేక సందర్భాల్లో స్పష్టం చేశారని గుర్తు చేశారు. అయినా, మోదీ ప్రభుత్వం దక్షిణాదికి అన్యాయం చేస్తుందంటూ విమర్శించడం కాంగ్రెస్ తదితర పక్షాల రాజకీయ అవకాశవాదం తప్ప మరొకటి కాదన్నారు.

వాస్తవానికి దక్షిణ భారతదేశం పట్ల మోదీ ప్రత్యేక అభిమానాన్ని చాటుకుంటున్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఉత్తరదక్షిణం మధ్య విభజన తీసుకొస్తుంటే.. మోదీ మాత్రం కాశీ తమిళ సంగమం, కాశీ తెలుగు సంగమం వంటి కార్యక్రమాలతో ఉత్తరదక్షిణ భారతదేశం మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని భారతీయ భాషలకు, సంస్కృతులకు పెద్దపీట వేస్తున్నారని, 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం చేయాలన్న సంకల్పంతో మోడీ గారు అన్ని రాష్ట్రాలను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. దీంతో మోడీకి, బీజేపీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ జీర్ణించుకోలేక కాంగ్రెస్ తదితర బీజేపీ ప్రత్యర్థులు అర్థంలేని అంశాలను తెరపైకి తీసుకొస్తున్నాయని కిషన్ రెడ్డి విరుచుకుపడ్డారు. ప్రజలెవరూ వీటిని విశ్వసించొద్దని, 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' విధానానికి పెద్దపీట వేస్తున్న మోదీ ప్రభుత్వం, నియోజకవర్గాల పునర్విభజనతోనే కాదు, మరే విషయంలోనే దేశంలో ఏ ఒక్క రాష్ట్రానికి, ఏ ఒక్క ప్రాంతానికి అన్యాయం జరగనీయదని నేను హామీ ఇస్తున్నామన్నారు.

# ఘనంగా దావత్ ఏ ఇఫ్తార్

## సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి



**మహా :** దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### 357 ఆన్‌లైన్ మనీ గేమింగ్

# వెబ్‌సైట్‌లపై డీజీజీఐ కొరడా

## గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్

### రూ. 126 కోట్లు ఫ్రీజ్





**మహా :** ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థిక శాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. "సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచి పెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నాం. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశాం" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. "సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించాం. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వాటికి దూరంగా ఉండాలి. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయి" అని ఆర్థిక శాఖ హెచ్చరించింది.

# మరో ఉద్యోగ జాతర

## రెవెన్యూ శాఖలో 10,954 ఉద్యోగాలు

**ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ.. ఉగాది తర్వాత మరిన్ని నోటిఫికేషన్లు**





**మహా :** గ్రామ పరిపాలనను మరింత పటిష్టం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర రెవన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికార పోస్టులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుని ఈ నియామకాలను చేపట్టనున్నారు. త్వరలోనే నియామక ప్రక్రియ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. అయితే ఇటీవల కేబినెట్ సమావేశంలో ఈ ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కేబినెట్ నిర్ణయం మేరకు జీపీవో పేరుతో 10,954 పోస్టుల భర్తీకి ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుండగా, గతంలో వీఆర్వోలుగా పని చేసి ప్రస్తుతం వివిధ శాఖల్లో ఉన్న 6 వేల మందిని జీపీవోలుగా నియమించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అదనంగా 4వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉంది. ఉగాది నుంచి అన్ని శాఖల్లో ఖాళీల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. మొత్తం 61,579 పోస్టుల జాబితాను సిద్ధం చేసిన సర్కారు.. ఉగాది తర్వాత వారం లేదా పది రోజుల్లో 55 వేలకు పైగా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 58, 868 పోస్టులను భర్తీ చేసింది.

# రాష్ట్ర అధ్యక్షుడిని జాతీయ పార్టీ నిర్ణయించాలి

- అలా చేస్తేనే పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది
- రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే రబ్బర్ స్టాంపే
- మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్

**మహా :** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తే కొత్త అధ్యక్షుడు రబ్బర్ స్టాంప్‌గానే ఉంటారని రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త అధ్యక్షుడిని జాతీయ కమిటీ నిర్ణయిస్తే బాగుంటుందని, గతంలో మనం చూసిన అధ్యక్షుడు గ్రూప్ తయారు చేసుకొని పార్టీకి నష్టం చేశారని అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులను, జైలుకెళ్లిన కార్యకర్తలని గతంలో పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చే అధ్యక్షుడు అదే గ్రూపిజం చేస్తే పార్టీకి నష్టమని, ప్రస్తుతం పార్టీలో మంచి నాయకుల చేతులు కట్టి పడేశారని పేర్కొన్నారు. సీనియర్ నాయకులకు స్వేచ్ఛ ఇస్తే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని రాజాసింగ్ తెలిపారు. పార్టీ కొత్త అధ్యక్షుడు సీఎంతో రహస్య భేటీలు నిర్వహించవద్దని, సీనియర్ నేతలు, కార్యకర్తల మనసులో మాట బయటపెడుతున్నాని అన్నారు. ఇలాంటివి పార్టీ నేతలకు చెప్పాలే తప్ప మీడియాకు చెప్పవద్దని కొందరు సలహా ఇస్తున్నారంటూ పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లినా వినకపోవడం వల్లే ప్రజల ముందు పెడుతున్నట్లు చెప్పారు. సీనియర్ నాయకులను బీజేపీ గుర్తించట్లేదని, నామినేటెడ్ పోస్టులను సీనియర్ నేతలకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒకే తాను ముక్కలు

## మోడీ ఎవరికి అన్యాయం చేయరు.. ఎంపీ ఈటల రాజేందర్



**మహా :** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకే తాను ముక్కలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రెండు పార్టీలూ ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో అనేక సమావేశాలు నిర్వహించడం వెనుక వైఫల్యాలను దాచిపెట్టే ఉద్దేశమే ఉందన్నారు. హైదరాబాద్‌లో ఒకటి కాదు, ఏకంగా 50 మీటింగ్‌లు పెట్టినా, రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోలేరని ఈటల వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అభివృద్ధికి కంటే రాజకీయ ప్రచారానికే కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, దీనిపై కొందరు కావాలనే అపోహలు సృష్టిస్తున్నారని, ప్రజలు అవగాహనతో ఉండాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో రాష్ట్రాల ఆదాయంలో నష్టం జరుగుతోందన్న ఆరోపణలను ఈటల ఖండించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాలకు పన్నుల్లో వాటా పెరిగిందని, మౌలిక సదుపాయాల కోసం మరిన్ని నిధులు అందుతున్నాయని పేర్కొన్నారు. ఉత్తర ప్రదేశ్ వంటి పెద రాష్ట్రాలకు కేంద్రం అధిక నిధులు కేటాయిస్తోందన్న ఆరోపణలపై ఈటల స్పందిస్తూ, అభివృద్ధి లోపించిన ప్రాంతాలకు ఎక్కువ సహాయం అందించడం తప్పేమీ కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ తప్పుడు ప్రచారంతో ప్రజలను మోసగించేందుకు చూస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి నిధులు తగ్గించారన్న ఆరోపణలు నిరాధారమని, రైల్వే, రోడ్లు, ఇతర మౌలిక వసతుల కలయిక వల్ల రాష్ట్రాలకు మరింత అభివృద్ధి జరుగుతోందని ఈటల వివరించారు. భారతదేశం గట్టి రక్షణ వ్యవస్థను కలిగి ఉందని, పాకిస్తాన్‌లోని పరిస్థితులను చూస్తే మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న ముందుజాగ్రత్తలు అర్థమవుతాయని ఈటల వ్యాఖ్యానించారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అవినీతి తారాస్థాయికి చేరిందని ఈటల విమర్శించారు. కర్ణాటకలో ప్రస్తుతం 40% కమిషన్ ప్రభుత్వం నడుస్తోందని, ఇది ప్రజలకు తెలిసిందేనని తెలిపారు. మూసీ నది ప్రక్షాళన గురించి తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకోవద్దని ఈటల స్పష్టం చేశారు. మూసీ నది శుభ్రంగా ఉంచడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి మాత్రమే మాట్లాడానని, రేవంత్ రెడ్డి పేర్కొన్న సుందరీకరణ గురించి కాదని స్పష్టం చేశారు.

# బీజేపీని ఇరకాటంలో పెట్టిన బీసీ బిల్లు

## ఎంపీలు వర్సెస్ ఎమ్మెల్యేలు అన్నట్లుగా సీన్

### ముస్లింలకు బీసీ రిజర్వేషన్లను సమర్పించిన బీజేఎల్ పీ పార్టీ లైన్ కు విరుద్ధమంటున్న ఎంపీలు




**మహా :** కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన బీసీ రిజర్వేషన్ బిల్లు, రాష్ట్ర బీజేపీలో రచ్చకు దారి తీసింది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్రం అనుమతివ్వాలని కోరుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టింది రేవంత్ ప్రభుత్వం. ఈ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ తరపున ఆ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ మాట్లాడుతూ అనేక అంశాలను ప్రస్తావించారు. ఆయన ప్రస్తావించిన మాటలు ప్రస్తుతం పార్టీలో సెగలు పుట్టిస్తున్నాయి. పార్టీ లైన్‌కు పూర్తి వ్యతిరేకంగా అసెంబ్లీలో పాయల్ శంకర్ కామెంట్స్ చేశారని పార్టీ శ్రేణులు అంటున్నాయి. ముఖ్యంగా మేమెంతో మాకంతే అనే కాంగ్రెస్ నినాదాన్ని ఆయన ఎలా ప్రస్తావిస్తారని ప్రశ్నిస్తున్నారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలే కాదు శాసనసభలో కూడా బీసీ రిజర్వేషన్లు కావాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. ఈ కామెంట్స్ బీజేపీలో ఎమ్మెల్యేలు వర్సెస్ ఎంపీలుగా అన్నట్లుగా మారాయన్న చర్చ మొదలైంది. బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ వ్యతిరేకిస్తుందని కాంగ్రెస్ అనుకుంది. కాంగ్రెస్ అలా అనుకోవడానికి కారణం ముస్లింలను బీసీల్లో కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడమే. బీసీలతో కలిపి ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని బీజేపీ ముందు నుంచి వ్యతిరేకిస్తూ వస్తోంది. అనేక సందర్భాలలో ముస్లిలకు రిజర్వేషన్లను కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని కూడా పార్టీ నేతలు పలు వేదికల ద్వారా తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ ఇదే అంశాన్ని అమిత్ షా పదే పదే ప్రస్తావించారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగించి ఆ రిజర్వేషన్లను బీసీలకు ఇస్తామని ప్రకటించారు. కానీ అందుకు భిన్నంగా అసెంబ్లీలో ముస్లింలతో కలిపి ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మద్దతు తెలపడం ఇప్పుడు పార్టీలో అంతర్గత చర్చకు దారితీసింది. ఎమ్మెల్యేలు బీసీ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడిన మాటలను బీజేపీ ఎంపీలు వ్యతిరేకిస్తున్నారు. పార్టీ లైన్‌లో ఉన్నవారు ఎవరైనా ముస్లింలతో కలిపి బీసీ రిజర్వేషన్లు ఉన్న బిల్లును వ్యతిరేకిస్తారని, అలాంటి బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు ఎలా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని అంటున్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వేదికగా మాట్లాడిన ప్రతి మాట జాతీయ నాయకత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా ఉందంటున్నారు. మొత్తంగా బీజేపీని ఇరకాటంలో పెట్టడంలో సీఎం రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారని కాషాయ నేతలు గుసగుసలాడుకుంటున్నారు. బీసీలకు రిజర్వేషన్లు అంటూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేల మద్దతు తీసుకోవడంతో బీజేపీ జాతీయ నాయకత్వం ఇరకాటంలో పడ్డట్టు అయిందంటున్నారు. 9వ షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లు చేర్చేందుకు కేంద్రం దగ్గరకు సీఎం రేవంత్ రెడ్డి డెలిగేషన్ తీసుకెళ్తే బీజేపీ నేతలు వెళ్ళాలా లేదా అన్న దానిపై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. బీజేపీలో ఉన్న కేంద్ర మంత్రులు, ఎంపీలు ముస్లింలతో కూడిన రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పైగా పార్టీ లైన్‌కు విరుద్ధంగా ముస్లింతో కూడిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఎమ్మెల్యేలు మద్దతు ఎలా ఇస్తారంటూ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. ఇప్పుడు బీజేపీ ఎమ్మెల్యేలు చేసిన పనికి జాతీయ నాయకత్వం తలలు పట్టుకునే పరిస్థితి వస్తుందని ఎంపీలు టెన్షన్ పడుతున్నారు. ముందు నుంచి రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్న కులగణనపై విమర్శలు చేస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వం ఇక్కడి ఎమ్మెల్యేల తీరుతో సమాధానం చెప్పుకునే పరిస్థితి వచ్చింది. బీసీ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపే విధంగా చేయడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ కావడంతో బీజేపీ ఇరకాటంలో పడింది. ఇదే ఇప్పుడు తెలంగాణ బీజేపీలో ఎంపీలు వర్సెస్ ఎమ్మెల్యేలు అన్నట్లుగా మార్చింది. ఈ ఇష్యూ ఎటు వైపు దారి తీస్తుందో బీజేపీ జాతీయ నాయకత్వం ఎలా స్పందిస్తుందో చూడాలంటున్నారు పార్టీ నాయకులు.

EDITORIAL
సంపాదకీయం

# సౌత్ పోరాటానికి కేంద్రం తగ్గుతుందా?

**డీ లిమిటేషన్ పై సౌత్ స్టేట్స్ ఢీ అంటున్నాయి. జనాభా ప్రాతిపదికన చేయాలనుకుంటే పాతికేళ్ళు వాయిదావేయాలని, లేదా రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకుని సంఖ్య పెంచకుండా పునర్విభజన చేయాలన్న డిమాండ్లు అఖిలపక్షం వినిపిస్తోంది. ఇలా కాకుండా విభజన జరిగితే దక్షిణాది నామమాత్రమై ఉత్తరాది పెత్తనమే అన్నింటా సాగుతుంది. రాజకీయంగా, ప్రగతిపరంగా తీవ్రనష్టం వాటిల్లనుంది. భారత ప్రభుత్వంలో దక్షిణాది భాగస్వామ్యం గణనీయంగా తగ్గిపోతుంది. ఒకరకంగా ఈ రాష్ట్రాల మద్దతు లేకున్నా.. కేంద్రానికి పోయేదేం లేదన్నట్లుగా రాజకీయం మారిపోతోంది. దీనిని నిలదిస్తూ చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ చొరవచూపి కేంద్రంతో యుద్ధానికి దిగారు. నలుగురు ముఖ్యమంత్రులు, పదిహేనుపార్టీలను ఒకేవేదికమీదకు తెచ్చారు. మోదీషా వ్యూహం చివరిదాకా అంతుపట్టదు. ఇప్పటిదాకా అందిన లీకులు దక్షిణాది పుట్టిముంచేలా ఉన్నాయి. అమిత్ షా పలు సమావేశాల్లో కూడా ఏదో తేడా జరగబోతోంది అన్న సంకేతాలు ఇస్తూనే ఉన్నారు. తమిళనాడు, తెలంగాణ ఈ పోరులో దూకుడుగా సాగుతున్నాయి. మొట్టమొదటగా కేరళకు వెళ్ళి ఈ సమస్యపై మాట్లాడింది సీఎం రేవంత్ రెడ్డి. ఇపుడు ఇది బలంగా అంటుకుంది. మరి సౌత్ పోరాటానికి కేంద్రం తగ్గుతుందా?**

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కందిరామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**




సౌత్ సైరన్ మోగించింది. డీ లిమిటేషన్ పై తమిళనాడు సీఎం స్టాలిన్ నాయకత్వంలో దక్షిణాది గర్జించింది. పునర్విభజన వేలాడుతున్న కత్తి అని కేరళ సీఎం విజయన్ అంటున్నారు. దక్షిణాదిని సెకండరీ సిటిజన్లుగా ఉత్తరాది మారుస్తుంది. జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌ను ఒప్పుకునేది లేదు. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిగతా రాష్ట్రాలపై ఆధిపత్యం చలాయిస్తాయి. ఈ భీమార్ రాష్ట్రాలు దేశాన్ని శాసిస్తాయి. లోక్ సభ సీట్లు మరో 25 ఏళ్ళు పెంచకూడదు.

> **బీజేపీ సీట్లసంఖ్య పెంచాలన్న ప్రణాళికతో ఉందని, దీనివల్ల సౌత్ స్టేట్స్ కు తీవ్ర అన్యాయమన్న చర్చ ఈ ప్రాంత రాజకీయపక్షాలు లేవనెత్తుతున్నాయి. సౌత్ లో బిజెపికి ఇప్పటిదాకా పెద్దగా పట్టుచిక్కలేదు. ఈ క్రమంలో తాజా ప్రచారం.. ఈ ప్రాంతంలో మెరుగుపడుతున్న పార్టీకి శాపంగా మారే అవకాశాలున్నాయి. సౌత్ ను నిర్లక్ష్యం చేస్తే.. భవిష్యత్తులో బిజెపికి కష్టాలు తప్పవు.**

రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకుని అంతర్గతంగా డీలిమిటేషన్ చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. చెన్నైలో జరిగిన అఖిలపక్ష జేఏసీ సమావేశం లో ఇదే తీర్మానించారు. దక్షిణాది గళమెత్తినపుడల్లా.. ఏరాష్ట్రంలో సీట్లు తగ్గవని అమిత్ షా, బిజెపి నాయకత్వం స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. అయితే బిజెపి సీట్లసంఖ్య పెంచాలన్న ప్రణాళికతో ఉందని, దీనివల్ల సౌత్ స్టేట్స్ కు తీవ్ర అన్యాయమన్న చర్చ ఈ ప్రాంత రాజకీయపక్షాలు లేవనెత్తుతున్నాయి. సౌత్ లో బిజెపికి ఇప్పటిదాకా పెద్దగా పట్టుచిక్కలేదు. ఈ క్రమంలో తాజా ప్రచారం.. ఈ ప్రాంతంలో మెరుగుపడుతున్న పార్టీకి శాపంగా మారే అవకాశాలున్నాయి. సౌత్ ను నిర్లక్ష్యం చేస్తే.. భవిష్యత్తులో బిజెపికి కష్టాలు తప్పవు.



చెన్నై అఖిలపక్ష సమావేశం భారత రాజకీయాల్లో సరి కొత్త సన్నివేశమే. బీజేపీకి కొత్త సవాలే. పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గితే, అభిప్రాయాలు వ్యక్తంచేసే బలం తగ్గుతుంది. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం పోరాటం చేయాల్సి వస్తుంది. సౌత్ సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు ఇక్కడి ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది అని దీనిని వ్యతిరేకిస్తున్న రాజకీయపక్షాలు అంటున్నాయి. ఓవైపు ఏకపక్షంగా ప్రతిపాదనలు చేసుకుంటూ వెళ్తున్న బీజేపీ సీట్ల పెంపు వ్యూహం రాజకీయాలనే కాదు.. రాష్ట్రాల ప్రగతి ముఖచిత్రాలనే మార్చే అవకాశాలున్నాయి. ఇపుడు దేశ ఆదాయంలో 30 శాతం ఐదు సౌత్ స్టేట్స్ నుండే వస్తుండగా, దేశ పురోగమనంలో ఈ ప్రాంతాలే కీలకం. ఈ ప్రాంతాల హక్కులను విస్మరించేలా.. కేంద్రం పోకడ ఉండడాన్ని రాజకీయాలు పక్కనబెట్టి ఈ ప్రాంత పార్టీలు, నేతలు ఖండిస్తున్నారు. సౌత్ లో 33 శాతం సీట్లు పెంచాలని లేదా పాత పద్ధతిలోనే పునర్విభజన సాగాలని కోరుకుంటున్నారు. 2026లో జరిగే డీమిలిటేషన్ ప్రక్రియలో పారదర్శకత కానీ స్పష్టత కానీ లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ లో హైదరాబాద్ లో జరిగే భేటీ కీలకం కానుంది. చెన్నైలో ఒకేవేదికపై సీఎం రేవంత్ , కాంగ్రెస్ నేతలు, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు కనిపించారు. ఈ సన్నివేశం ఆసక్తికరంగా ఉంది. రాష్ట్రం కోసం బయటివేదికలపై కొట్లాడుతామని, ఇందులో రాజకీయాలకు తావులేదని నేతలు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతామన్న సంకేతం ఈ వేదిక ద్వారా స్పష్టమైంది. లౌకికపార్టీల భావసారూప్యత భవిష్యత్ రాజకీయాలకు, పోరాటాలకు సంకేతమా అన్నది చూడాలి. చెన్నై భేటీకి హాజరైన నేతలు తర్వాత సమావేశం హైదరాబాద్ లో నిర్వహించాలని నిర్ణయించగా, ఈ భేటీకి బీఆర్ఎస్ హాజరవుతుందా లేదా చూడాలి. చెన్నైలో రేవంత్ తో పాటు కేసీఆర్ ను కూడా స్వాగతిస్తూ స్టాలిన్ హోర్డింగ్‌లు పెట్టారు. మరి తెలంగాణలో ఏ విధంగా నిర్వహిస్తారన్న ఉత్కంఠ నెలకొంది. రేవంత్ రాజకీయ చాణక్యాన్ని రాజకీయ పక్షాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

రెండు బిల్లులతో రేవంత్ సంచలనానికి నాంది పలికారు. దేశంలో ఎవరూచేయని సాహసం చేశారు. బిసి బిల్లుతో ప్రత్యర్థిపార్టీలను షాక్ కు గురిచేసిన సీఎం, ఎస్సీవర్గీకరణ బిల్లుతో ముందడుగు వేశారు. అయితే ప్రభుత్వ విజయాలపై పండుగ వాతావరణం తీసుకురాలేకపోయినట్లు గ్రౌండ్ చెబుతోంది. ఆదిలాబాద్ లాంటి ఒకటి, రెండు జిల్లాల్లో మినహా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సంబురాలు జరగలేదు. తెలంగాణ ప్రభుత్వం ఈసారి బడ్జెట్ సమావేశాల సందర్భంగా చాలా పెద్ద నిర్ణయాలు తీసుకుంది. కానీ వాటినుండి ఆశించిన పేరు మాత్రం తీసుకోలేకపోతోంది. ఊరూవాడా పండుగ జరగాల్సిన చోట ఒకటి, రెండు జిల్లాల్లో పండుగ చేసిన క్యాడర్ తమ పనిలో తాము మునిగిపోయారు. కార్యక్రమాల రూపకల్పన, విజయోత్సవాల నిర్వహణపై పదవులు పొందిన నేతలు కానీ,పార్టీ కానీ తమ స్వంతం చేసుకోకపోవడంపై నేతలే విస్తుపోతున్నారు. కమిటీలు, పార్టీ నిర్మాణంలో అంతులేని జాప్యం జరగడంతో.. పార్టీకి, ప్రభుత్వానికి ఎంత కష్టపడ్డా అనుసంధానించలేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. కష్టపడ్డవారినీ, కష్టపడనివారినీ ఒకే గాటన కడుతుండడం కూడా పనిచేసే నేతలను నిరుత్సాహపరుస్తోంది. నాలుగుదశబ్దాల బిసి ఉద్యమానికి, ఎస్సీవర్గీకరణ అంశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం సాహసోపేతమైన పరిష్కారం చూపింది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్యానికి, నిబద్ధతకు ఈ బిల్లులు నిదర్శనంగా నిలుస్తున్నాయి. వరుస సమీక్షలు చేస్తూ, పనిచేసిన నేతలకు గ్రేడింగ్ పద్ధతిన ప్రోత్సహిస్తూ ముందుకు సాగితేనే కాంగ్రెస్ పార్టీలో జోష్ వచ్చే అవకాశముంది. పదవుల్లో ఉన్న నేతలు రిలాక్స్ అవుతున్నారని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశాక కూడా.. చాలా మంది నేతల్లో మార్పురాకపోవడం ప్రక్షాళన అవసరాన్ని సూచిస్తోంది. మీనాక్షి నటరాజన్ వచ్చిన తర్వాత కూడా పదవుల భర్తీలో ఎప్పటిమాదిరిగానే జాప్యం జరుగుతుండగా, అవే కసరత్తులు, సర్వేలు, సమీక్షలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ వద్ద భవిష్యత్తుపై ఎలాంటి వ్యూహాలున్నాయో.. ముందుముందు తెలుస్తుంది.

> **బీజేపీ సీట్లసంఖ్య పెంచాలన్న ప్రణాళికతో ఉందని, దీనివల్ల సౌత్ స్టేట్స్ కు తీవ్ర అన్యాయమన్న చర్చ ఈ ప్రాంత రాజకీయపక్షాలు లేవనెత్తుతున్నాయి. సౌత్ లో బిజెపికి ఇప్పటిదాకా పెద్దగా పట్టుచిక్కలేదు. ఈ క్రమంలో తాజా ప్రచారం.. ఈ ప్రాంతంలో మెరుగుపడుతున్న పార్టీకి శాపంగా మారే అవకాశాలున్నాయి. సౌత్ ను నిర్లక్ష్యం చేస్తే.. భవిష్యత్తులో బిజెపికి కష్టాలు తప్పవు.**

> **ఓవైపు ఏకపక్షంగా ప్రతిపాదనలు చేసుకుంటూ వెళ్తున్న బీజేపీ సీట్ల పెంపు వ్యూహం రాజకీయాలనే కాదు.. రాష్ట్రాల ప్రగతి ముఖచిత్రాలనే మార్చే అవకాశాలున్నాయి. ఇపుడు దేశ ఆదాయంలో 30 శాతం ఐదు సౌత్ స్టేట్స్ నుండే వస్తుండగా, దేశ పురోగమనంలో ఈ ప్రాంతాలే కీలకం. ఈ ప్రాంతాల హక్కులను విస్మరించేలా.. కేంద్రం పోకడ ఉండడాన్ని రాజకీయాలు పక్కనబెట్టి ఈ ప్రాంత పార్టీలు, నేతలు ఖండిస్తున్నారు.**

> **రెండు బిల్లులతో రేవంత్ సంచలనానికి నాంది పలికారు. దేశంలో ఎవరూచేయని సాహసం చేశారు. బిసి బిల్లుతో ప్రత్యర్థిపార్టీలను షాక్ కు గురిచేసిన సీఎం, ఎస్సీవర్గీకరణ బిల్లుతో ముందడుగు వేశారు. అయితే ప్రభుత్వ విజయాలపై పండుగ వాతావరణం తీసుకురాలేక పోయినట్లు గ్రౌండ్ చెబుతోంది. ఆదిలాబాద్ లాంటి ఒకటి, రెండు జిల్లాల్లో మినహా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సంబురాలు జరగలేదు. తెలంగాణ ప్రభుత్వం ఈసారి బడ్జెట్ సమావేశాల సందర్భంగా చాలా పెద్ద నిర్ణయాలు తీసుకుంది. కానీ వాటినుండి ఆశించిన పేరు మాత్రం తీసుకోలేకపోతోంది.**

> **కమిటీలు, పార్టీ నిర్మాణంలో అంతులేని జాప్యం జరగడంతో.. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఎంత కష్టపడ్డా అనుసంధానించ లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. కష్టపడ్డవారినీ, కష్టపడనివారినీ ఒకే గాటన కడుతుండడం కూడా పనిచేసే నేతలను నిరుత్సాహపరుస్తోంది. నాలుగుదశాబ్దాల బిసి ఉద్యమానికి, ఎస్సీవర్గీకరణ అంశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం సాహసోపేతమైన పరిష్కారం చూపింది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్యానికి, నిబద్ధతకు ఈ బిల్లులు నిదర్శనంగా నిలుస్తున్నాయి. వరుస సమీక్షలు చేస్తూ, పనిచేసిన నేతలకు గ్రేడింగ్ పద్ధతిన ప్రోత్సహిస్తూ ముందుకు సాగితేనే కాంగ్రెస్ పార్టీలో జోష్ వచ్చే అవకాశముంది. పార్టీ నిర్ణయాలు, విజయాలు మారుమూలకు కూడా చేరుతాయి.**

# కదిరి కుంకుమ 100 ఏళ్ల వారసత్వం

***కుంకుమ అనేది సాంప్రదాయకంగా మహిళలు నుదుటిన ధరించే ఎరుపు రంగు. ఇది శుభానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. అనేక సాంస్కృతిక, మతపరమైన ఆచారాలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది కుంకుమ. ఈ కుంకుమపై లోకల్ 18 అందిస్తోంది ప్రత్యేక కథనం. ప్రత్యేకించి కదిరి కుంకుమ అంటే ఎంతో ప్రసిద్ధి గాంచింది. కదిరి చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు లక్ష్మీ నరసింహ స్వామి తిరుణాల పండుగ సందర్భంగా, వారి ఇంటికి వచ్చిన వారికి కుంకుమ తీసి పంపడం ఇక్కడున్న వారికి ఒక ఆనవాయితీగా వస్తోంది. కుంకుమ లేని పండుగ ఉండదు.***



కుంకుమ ఎన్నో సందర్భాల్లో ఉపయోగిస్తారు. బుక్కపట్నంలో పుట్టిన శ్రీనివాస్ వారి ముత్తాతల కాలం నుంచి, దాదాపు 100 సంవత్సరాల నుండి కుంకుమ అమ్ముతున్నారు. కదిరి బ్రహ్మోత్సవాల తిరుణాల సందర్భంగా వంద సంవత్సరాల నుండి ఇదే ప్రాంతంలో కుంకుమ అమ్మడం వారి వారసత్వమును కాపాడుకుంటున్నాం అంటూ కుంకుమను తయారు చేయడానికి పసుపు, పటిక, నిమ్మరసం వాడతాము అని లోకల్ 18 కి తెలిపారు శ్రీనివాస్. కుంకుమ గురించి క్లుప్తంగా: కుంకుమను హిందువులు ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. ఇది సాధారణంగా నుదుటి మీద పెట్టుకుంటారు. భారతీయ తత్వశాస్త్రం ప్రకారం మానవ శరీరం మొత్తం ఏడు చక్రాలు (శక్తి కేంద్రాలు) గా విభజింపబడి ఉంటుంది. ఇందులో ఆరోది రెండు కనుబొమ్మల మధ్య ఉండే ప్రదేశం. దీనినే ఆజ్ఞా చక్రం లేదా మూడో నేత్రం అని కూడా అంటారు. ఈ నేత్రం ద్వారానే మనుషులు భగవంతుని దర్శించగలరని హిందువుల ప్రగాఢ విశ్వాసం. అందుకు ప్రతీకగా ఇక్కడ కుంకుమ ధరిస్తారు. కుంకుమను సాధారణంగా నుదుటి మీద పెట్టుకుంటారు. వివాహిత మహిళలకు కుంకుమ చాలా ముఖ్యమైనది. అయిదో తనముగా భావిస్తారు. ఇది వారి వైవాహిక స్థితికి చిహ్నంగా పరిగణించబడుతుంది. పూజలలో కుంకుమ ను విరివిగా ఉపయోగిస్తారు. కుంకుమలో వివిధ రంగులు, రకాలు ఉన్నాయి. ఎరుపు కుంకుమ చాలా సాధారణం. ఇతర రంగులలో పసుపు, నారింజ ఉన్నాయి. కుంకుమ అనేది భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం. దీనికి లోతైన సాంస్కృతిక, హిందూ మతపరమైన ప్రాముఖ్యత ఉంది.

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

**మీ రచనలు పంపాల్సిన చిరునామా:**

mahaapatrika@gmail.com

whatsapp- 74369 39999

# పరీక్ష రాసి వస్తూ టెన్త్ విద్యార్థిని మృతి

## హైదరాబాద్‌లో తీవ్ర విషాదం



**మహా :** పరీక్ష రాసి ఇంటికి వెళ్తున్న పదో తరగతి విద్యార్థిని బస్సు కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన శనివారం గచ్చిబౌలి ఫ్లైఓవర్ మీద జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 21 నుంచి పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు మొదలవగా, శనివారంసెకండ్ లాంగ్వేజ్ పరీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే ప్రభాతి ఛత్రియ (16) అనే పదో తరగతి విద్యార్థి పరీక్ష ముగించుకుని తన సోదరుడు సుమన్ ఛత్రియతో కలిసి ఇంటికి బయలుదేరింది. గచ్చిబౌలి నుంచి లింగంపల్లి వైపు వెళ్తుండగా ఫ్లైఓవర్ మీద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రభాతి ఛత్రియ మీది నుంచి ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్సు వెళ్లటంతో విద్యార్థిని అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. కాగా విద్యార్థిని సోదరుడు సుమన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. టీఎన్జీవో కాలనీకి చెందిన ప్రభాతి ఛత్రియకు గచ్చిబౌలిలో పరీక్షా కేంద్రం పడింది. దీంతో తన సోదరిని పరీక్ష కేంద్రానికి తన ద్విచక్రవాహనంపై తీసుకెళ్లిన సుమన్ ఛత్రియ ఎగ్జామ్ రాసిన తర్వాత ఇంటికి తిరిగి తీసుకొస్తున్న క్రమంలో గచ్చిబౌలి ఫ్లైఓవర్ వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్ కింద పడింది. ఈ ప్రమాదంలో విద్యార్థిని తీవ్రంగా గాయపడటంతో.. ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయింది. కాగా సుమన్ ఛత్రియకు తీవ్ర గాయాలయ్యాయి. మిగతా వాహనదారులు ఇచ్చిన సమాచారంతో..రాయదుర్గం పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. గాయపడిన సుమన్ ఛత్రియను స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ ప్రమాదానికి కారణం ఏంటీ అనేది పోలీసులు విచారిస్తున్నారు. ద్విచక్రవాహనం అతివేగంగా వెళ్లటం వల్లే ఫ్లైఓవర్ మీద అదుపుతప్పి కింద పడిపోయి ఉంటుందని భావిస్తున్నారు. అదే సమయంలో అటుగా ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్సు రావటంతో అమ్మాయి బస్సు టైర్ల కింద పడిపోగా తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు వదిలినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించినట్టు సమాచారం. కాగా ఈ ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలుసుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# జనాభా తక్కువ సెల్ ఫోన్లు ఎక్కువ

## తెలంగాణలో ఇదీ పరిస్థితి.. ట్రాయ్ నివేదిక

**రాష్ట్రంలో మొత్తం టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య 4.19 కోట్లు**

**ఇందులో మొబైల్ ఫోన్ వినియోగదారుల సంఖ్య 4.4 కోట్లు**

**ల్యాండ్‌లైన్ వినియోగదారుల సంఖ్య 15.25 లక్షలు**

**రాష్ట్రంలో సగటున ప్రతి 100 మందికి 105కి పైగా మొబైల్ ఫోన్లు**



**మహా :** తెలంగాణలో రోజురోజుకూ మొబైల్ ఫోన్ల వినియోగం పెరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో జనాభా కంటే మొబైల్ ఫోన్లు అధికంగా ఉన్నాయి. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) 2024 సెప్టెంబర్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఉన్న మొత్తం టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య 4.19 కోట్లు. ఇందులో మొబైల్ ఫోన్ వినియోగదారుల సంఖ్య 4.4 కోట్లు కాగా, ల్యాండ్‌లైన్ వినియోగదారుల సంఖ్య15.25 లక్షలుగా ఉంది. ఇక టెలిఫోన్ వినియోగదారుల్లో 60 శాతానికి పైగా పట్టణ ప్రాంతాల్లో ఉంటే.. 39 శాతానికి పైగా గ్రామీణంలో ఉన్నారు. కేవలం మొబైల్ ఫోన్ల వినియోగదారులను చూస్తే పట్టణాల్లో 59 శాతం మంది, గ్రామీణ ప్రాంతంలో 41 శాతం మంది ఉన్నారు. అలాగే ల్యాండ్‌లైన్ వినియోగదారుల్లో 96 శాతం పట్టణాల్లో ఉంటే.. గ్రామీణంలో కేవలం 4 శాతం మాత్రమే. ట్రాయ్ నివేదిక ప్రకారం మొబైల్ ఫోన్ల వినియోగానికి సంబంధించి రాష్ట్ర వైర్‌లెస్ టెలీ డెన్సిటీ 105.32 శాతంగా ఉంది. అంటే రాష్ట్రంలోని సగటున ప్రతి 100 మందికి 105కి పైగా మొబైల్ ఫోన్లు ఉన్నాయి. ఈ అంశంలో రాష్ట్రం దేశంలో నాలుగో స్థానంలో ఉంది. గోవా152, కేరళ115, హర్యానా 114 శాతంతో మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. అలాగే తెలంగాణలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 3.64కోట్లుగా ఉంది. ఏది ఏమైనప్పటికీ ఈ గణాంకాలు తెలంగాణ ప్రజలు కమ్యూనికేషన్,టెక్నాలజీకి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో తెలియజేస్తున్నాయి. సమాచార సేకరణ, డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ విద్య వంటి అనేక అవసరాల కోసం మొబైల్ ఫోన్లు నేడు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో మొబైల్ కనెక్టివిటీ ఉండటం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ముఖ్యం.

# కేసీఆర్ పగటి కలలు మానుకోవాలి



(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని, బిఆర్ఎస్ సృష్టించిన ఆర్ధిక విధ్వంస పునాధుల మీద రైజింగ్ తెలంగాణ నినాదంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామన్నారు. గత పదేళ్లతో పోలిస్తే తెలంగాణ ఇప్పుడు ప్రగతి పథంలో కొనసాగుతోందన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూసి బిఆర్ఎస్ నేతలకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, సింగిల్‌గానే కాదు మీరు బీజేపీతో జతకట్టినా మళ్లీ అధికారం కాంగ్రెస్‌దేనని అన్నారు. పదేళ్ల పాలనపై బిఆర్ఎస్ పేరు ఎత్తితేనే తెలంగాణ ప్రజలు చీదరించుకుంటున్నారని, పదేళ్లు మీరు కేంద్రంలోని నరేంద్ర మోదీకి దాసోహం కావడంతోనే తెలంగాణకు కేంద్రం నుండి న్యాయంగా దక్కాల్సిన వాటాలు దక్కలేదన్నారు. కుటుంబ కోసం కేసిఆర్ తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టారన్నారు. పదేళ్ల పిట్ట కథలు చెప్పుకుంటూ పాలన సాగించిన మీకు ఇప్పుడు తెలంగాణ అభివృద్ధిలో పయణిస్తుంటే సమస్యల వలయంలో చిక్కుకుందని వ్యాఖ్యానించడం మీ అహంకారానికి నిదర్శనమని కేసీఆర్ అన్నారు. రైతు బంధు పేరుతో మీ అనుచరుల రియల్ ఎస్టేట్ భూమలకు, వివాదాస్పద భూములకు కూడా నగదు చెల్లించి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చారన్నారు.



# ఉప్పల్ లో సన్‌రైజర్స్ మ్యాచ్, ఐపీఎల్ బ్లాక్ టికెట్స్ దందా గుట్టురట్టు

**ఉప్పల్,మహా:** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పల్ మెట్రో స్టేషన్ దగ్గర రేపు జరగబోయే మ్యాచ్ టిక్కెట్ల ను బ్లాక్ లో అమ్ముటున్న భరద్వాజ్ అనే వ్యక్తి ని పట్టుకుని ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో అప్పగించిన ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసులు,ఐపీఎల్ 2025 లో భాగంగా 18వ సీజన్ ఈ రోజు నుంచి ప్రారంభం కానుంది. అలాగే రెండో మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ , రాజస్థాన్ రాయల్స్ జట్లు ఉప్పల్ స్టేడియం లో తలపడనున్నాయి. అయితే గతంలో ఫైనల్ వరకు చేరుకొని నిరాశ పరిచినా సన్‌రైజర్స్ రన్నర్ ఆఫ్‌గా నిలిచిన హైదరాబాద్ జట్టు.ఈ సీజన్లో మ్యాచుల కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు.ఈ నెల 22, 27న జరిగే రెండు మ్యాచుల టికెట్లను ఆన్ లైన్, ఆఫ్ లైన్‌లో అందుబాటులో ఉంచగా గంటల వ్యవధిలోనే అన్ని టికెట్లు అమ్ముడు పోయాయి.దీంతో మొదటి మ్యాచ్ చూడాలని ఆశ పడిన వారికి టికెట్లు దొరక్కపోవడంతో భారీ డిమాండ్ ఏర్పడింది.ఈ డిమాండ్‌ను క్యాచ్ చేసుకునేందుకు కొందరు కేటుగాళ్లు.. బ్లాక్ లో టికెట్లను విక్రయిస్తున్నారు. ఉప్పల్ స్టేడియానికి టికెట్ల కోసం వచ్చి.. వెళ్తున్న వారిని టార్గెట్ గా చేసుకొని భరద్వాజ్ అనే యువకుడు తన వద్ద ఉన్న టికేట్లను అధిక ధరలకు బ్లాక్ టికెట్లు అమ్ముతున్నాడు. అయితే ఈ సమాచారం అందుకున్న పోలీసులు భదద్వాజ్ అనే యువకుడిని పట్టుకొని అరెస్ట్ చేశారు. అనంతరం అతని నుంచి నాలుగు టికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకొని.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా గత సంవత్సరం కూడా ఇలానే ముందుగానే టికెట్లను కొనుగోలు చేసిన కొంత మంది బ్లాక్ లో టికెట్లను అమ్ముకునే ప్రయత్నాలు చేయగా పోలీసులు వారిని పట్టుకొని బ్లాక్ టికెట్ల దందాను బట్టబయలు చేశారు.

# జర్నలిస్టుపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

## టియూడబ్ల్యుజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు



**హుజూర్ నగర్, మహా:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో జర్నలిస్ట్ కాంపాటి సందీప్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు దొంతగాని రాజా రమేష్, టీ యు డబ్ల్యూ జె 143 నియోజక వర్గ అధ్యక్షులు త్రిపురం రమేష్ రెడ్డి, ఆత్కూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డిఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. హుజూర్నగర్ నియోజకవర్గ రాజ్ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ కంపాటి సందీప్ పై మఠంపల్లి తహసిల్దార్ అక్రమంగా కేసు పెట్టారని ఈ విషయంపై కలెక్టర్ బహిరంగ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మఠంపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులతో మండలంలోని భూముల వివరాలను స్కాన్ చేయించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు విధి నిర్వహణలో భాగంగా వీడియోలు తీసిన కంపాటి సందీప్ పై తాహసిల్దార్ అక్రమ కేసు పెట్టారని అన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేత ప్రభుత్వ రికార్డులను స్కాన్ చేయించిన అధికారులు వారి ఉద్యోగాలు కాపాడుకునే క్రమంలో వీడియో తీసిన జర్నలిస్ట్ పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు.ప్రైవేట్ వ్యక్తులు రెవెన్యూ కార్యాలయంలో ఎలా స్కాన్ చేస్తారని ప్రశ్నించారు. ఆ సమయంలో తాహసిల్దార్ లేకున్నా తాను అక్కడే ఉన్నానని చెబుతూ తన విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.జిల్లా కలెక్టర్ ఈ విషయంపై బహిరంగంగా విచారణ చేయాలని కోరారు. అక్రమ కేసును వెంటనే తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి పిల్లలమర్రి శ్రీనివాస్ జానీ పాషా, దినం కొండ శేషం రాజు, నాగుల్ మీరా,పాలేల్లి నరేష్, ఏరా బోలు వెంకట్ రెడ్డి, రమేష్, తండు వెంకన్న, తండు నరేష్, లక్ష్మణ్, దొంతగాని రమేష్,రుద్ర పంగు శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్ష

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మహా :** వరంగల్ జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లకు 206 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి 202425 ఎండాకాలం ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఖరీఫ్‌లో జిల్లాలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం రబీకి సంబంధించిన 2 లక్షల 14 వేల 513 మెట్రిక్ టన్నుల సన్నరకం, 44 వేల 912 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం.. మొత్తం 2 లక్షల 59 వేల 425 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని కలెక్టర్ తెలిపారు. అలాగే రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉండాలని, కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్‌లో ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఏప్రిల్ మొదటి వారం నుంచి వరి కోతలు ప్రారంభమవుతాయని, కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పొరుగు రాష్ట్రాల నుంచి సన్న రకం వడ్లు రాకుండా చూడాలన్నారు.

# డీలిమిటేషన్ పై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

## పిల్ల పుట్టకముందే కుల్ల కుట్టినట్లు ఉంది : ఎంపీ ఈటెల రాజేందర్



**మహా:** డీలిమిటేషన్ మీద ఇప్పటివరకు కేంద్రం ఎలాంటి ప్రకటన చేయలేదు, పిల్ల పుట్టకముందే కుళ్ళ కుట్టినట్టు ఉంది ప్రతిపక్షాల తీరు అని ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు. ప్రాంతీయ పార్టీలు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలను కేంద్రప్రభుత్వం మీద ఎగదోసి పబ్బం గడుపుకొనే ప్రయత్నం తప్ప మరోటి కాదన్నారు. వీరికి నిజాయితీ, చిత్తశుద్ధి లేదు. స్వార్థ రాజకీయాలకోసం రెచ్చగొడుతున్నారని వీరికి నీతి జాతి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే తాను ముక్కలు అధికారం కోసం అర్రులు చాచే వాళ్లు అని, బీజేపీ ప్రజలకోసం ఆలోచన చేస్తే వీళ్లు సొంత ప్రయోజనాల కోసం ఆలోచన చేస్తారని పేర్కొన్నారు. జనాభా నియంత్రణ చేసిన దక్షిణ భారతదేశ రాష్ట్రాలకి ప్రోత్సహించే విధంగా నిర్ణయాలు ఉంటాయి తప్ప, నిరుత్సాహపరిచే విధంగా ఉండవని, ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే మాట్లాడడం మంచిపద్ధతి కాదన్నారు. కేంద్రం విధి విధానాలు ప్రకటించినప్పుడు మాట్లాడితే మంచిదని, దేశ పురోగమనంలో పాలుపంచుకోవాలని పిలుపునిస్తున్నామన్నారు.

# డీలిమిటేషన్‌పై ప్రశ్నించకుంటే మనల్ని చరిత్ర క్షమించదు

## అందరూ ఏకమవ్వాలి -కేటీఆర్



**మహా:** డీలిమిటేషన్‌పై ప్రశ్నించకుంటే తమను చరిత్ర క్షమించదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీలిమిటేషన్ అంశంపై అన్నిరాష్ట్రాలు ఏకమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం కేటీఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని, డీలిమిటేషన్ వల్ల తెలంగాణలో లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య తగ్గిపోతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం చూపించే వివక్షతో దక్షిణాది రాష్ట్రాలు పూర్తిగా నష్టపోతాయని అన్నారు. జనాభా ఆధారంగా సీట్లు పెంచడం సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగించినట్లవుతుంది ఆయన పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా జీడీపీ ప్రకారం చూసుకోవాలని, దేశంలో తెలంగాణ జనాభా 2.8 శాతం ఉంటే జీడీపీ పరంగా చూస్తే 5.1 శాతం అందిస్తోందని వెల్లడించారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి నిధుల సమస్యనే లేదు

## జూన్ 2 నుంచి స్వయం ఉపాధి పథకాల మంజూరి పత్రాలు అందజేస్తాం

### మధ్య దళారీల పైరవీలను ఎక్కడికి అక్కడ కట్టడి చేయండి

### పథకం అమలుపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష



**మహా:** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస పథకం ద్వారా యువత జీవితాల్లో మార్పు తీసుకురావడం కోసం అధికారులు అంకితభావంతో పని చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్దేశించారు. శనివారం అసెంబ్లీ కమిటీ హాల్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రాజీవ్ యువ వికాస పథకం అమలు గురించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 59 వేల మంది పైగా ఉద్యోగ నియామక పత్రాలు అందించామని, ఉద్యోగాలు రానటువంటి యువత వారి కాళ్ళ మీద వారు ఆర్థికంగా నిలబడటానికి రాజీవ్ యువ వికాస పథకం ద్వారా స్వయం ఉపాధి పథకాలు అందించాలని తీసుకున్న నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడానికి అధికారులు చాలా నిబద్ధతతో, పవిత్ర యజ్ఞంలా పనిచేయాలని సూచించారు. పథకం ప్రారంభించడానికి ముందే వనరుల సమీకరణకు సంబంధించి ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకున్నామని, నిధుల సమస్య కూడా లేదని వివరించారు. పథకంలో లబ్ధిదారుడికి మంజూరి పత్రం అందజేసినప్పటి నుంచి ఎంపిక చేసుకున్న యూనిట్ ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో స్థిర పడేంత వరకు కావలసిన సహకారాన్ని అందిస్తూ యువత జీవన ప్రమాణాలు పెంచే విధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. బ్యాంకు మార్జిన్ తో కలిపి రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం 9వేల కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెడుతున్నదని, ఈ డబ్బులతో యువత వారి కాళ్ళ మీద వారు నిలబడి తమదైన శైలిలో వ్యాపారంలో రాణించి అభివృద్ధి చెందాలన్నా ప్రభుత్వ ఆలోచన విధానాన్ని వంద శాతం అమలు చేసే విధంగా అధికారుల పనితీరు ఉండాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఈడబ్ల్యూఎస్ శాఖలను సమన్వయం చేస్తూ ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి రాజీవ్ యువ వికాస్ మిషన్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ మిషన్ బాధ్యతలు సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా శాఖల వారీగా ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో పర్యవేక్షించడానికి ఒక అధికారిని ప్రత్యేకంగా నియామకం చేయాలని ఆదేశించారు. నిర్దేశించుకున్న ముందస్తు జాబ్ క్యాలెండర్ ప్రకారం ఏప్రిల్ 5లోగా దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేసి ఏప్రిల్ 6 నుంచి మూడు వారాల్లో మండల స్థాయిలో లబ్ధిదారుల ఎంపికకు స్క్రూట్ ని చేయాలని చెప్పారు. ఆ తర్వాత లబ్ధిదారుల జాబితాను జిల్లా కలెక్టర్ కు మండల అధికారులు పంపించాలన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ వారం రోజుల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా ఇన్చార్జి మంత్రి అనుమతి కోసం పంపించి అప్రూవల్ వచ్చిన తర్వాత లబ్ధిదారులను ప్రకటించాలన్నారు. జూన్ రెండు నాడు స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు రాష్ట్ర వ్యాప్తంగా మంజూరి పత్రాలను అందజేయాలన్నారు.. జూన్ 2 నుంచి 9 వరకు లబ్ధిదారులకు సంబంధించిన పత్రాలను నియోజకవర్గాల్లో పంపిణీ చేయాలని చెప్పారు. ఆ తర్వాత లబ్ధిదారులకు వ్యాపార మెలకువలకు సంబంధించిన నైపుణ్యం అందించడానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్దేశించారు. ఈ ప్రక్రియలో ఎక్కడ కూడా మధ్య దళారీల పైరవీలు లేకుండా ఎక్కడికక్కడ కట్టడి చేయాలని, లబ్ధిదారుల ఎంపిక చాలా పారదర్శకంగా ఉండాలని సూచించారు. నిర్దేశించుకున్న కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో వుంది శాతం అమలు కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ ఉన్నత అధికారులు ఈ శ్రీధర్, శరత్, శ్రీధర్, దివ్య దేవరాజన్, తఫ్సీర్ ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పూర్తయింది

## ఇచ్చిన హామీమేరకు చేశాం.. 2 లక్షల పైనవి చేయం

### అసెంబ్లీలో మంత్రి తుమ్మల ప్రకటన.. వాకౌట్ చేసిన బీఆర్ఎస్

**హైదరాబాద్, మహా:** ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తైందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాష్ట్ర శాసనసభలో స్పష్టంచేశారు. 2 లక్షలకుపైగా ఉన్నవారికి మాఫీ చేస్తామని తాము చెప్పలేదని తేల్చిచెప్పారు. రూ.2 లక్షల లోపు రుణాలు అర్హులకు మాఫీ చేశామని తుమ్మల తెలిపారు. "ఖాతాలు వేరు కుటుంబాలు వేరు. మీరు అనుకునే వ్యవహారం వేరు, మేం చెప్పే వ్యవహారం వేరు. ప్రభుత్వ నిర్ణయం రూ.2 లక్షల వరకు ఉన్నటు వంటి రుణమాఫీ. రూ.2 లక్షల పైన లేదు. రూ.2 లక్షల లోపు రుణాలు ఉన్న వారు దాదాపు 25 లక్షల మంది వివరాలు మా దగ్గరకు చేరాయి. వాటికిగాను 20 వేల 6 వందల 16 కోట్లు మాఫీ జరిగింది అని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

**సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్**

రూ.2 లక్షల పైన ఉన్నవారు డబ్బులు కట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని, రూ.2 లక్షల లోపువారికే రుణమాఫీ అని వ్యవసాయ శాఖ మంత్రి అంటున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఇంకా చాలా మందికి రుణమాఫీ పూర్తి కాలేదని, మంత్రి మాత్రం రుణమాఫీ పూర్తయిందని అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల్ని ప్రభుత్వం మోసం చేసిందన్న బీఆర్ఎస్ సభ నుంచి వాకౌట్ చేసింది.



# అకాల వర్షాలతో నష్టపోయిన పంటల పరిశీలన

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, మహా:** డీలిమిటేషన్ పేరుతో చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగేది దొంగల ముఠా సమావేశమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ''ఆ సమావేశంలో పాల్గొనే పార్టీలు లిక్కర్ దందాతో దొరికినోళ్లే. స్టాలిన్ ప్రభుత్వం కూడా రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడింది. ప్రజలు స్టాలిన్ ప్రభుత్వంతో విసిగిపోయారు. తెలంగాణలోనూ అవినీతి పాలన, 6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాల వల్ల జనం కాంగ్రెస్ అంటేనే అసహ్యించుకుంటున్నారని చెప్పారు. గత పదేళ్ల పాలనలో చేసిన అవినీతి స్కాంల నుండి తప్పించుకునేందుకే బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తోందన్నారు. రెండు పార్టీలు ఒక్కటే ననే విషయం మరోసారి రుజువైందన్నారు. ఆయా పార్టీలన్నీ డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై బురదచల్లుతూ స్వార్ధ రాజకీయాలు చేస్తున్నాయన్నారు. అసలు డిలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదన్నారు. గైడ్ లైన్స్ కూడా రూపొందించిన అంశంపై అవాకులు చవాకులు పేలడం సిగ్గు చేటన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్ పార్టీల తీరు 'ఆలు లేదు..చూలు లేదు..అల్లుడి పేరు సోమలింగం''అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఈరోజు కరీంనర్ లోని చామనపల్లిలో బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ చెన్నైలో డీఎంకే ఆధ్వర్యంలో జరుగుతున్న డీలిమిటేషన్ మీటింగ్ తీరును తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. దోచుకున్నది దాచుకోవడానికి, అవినీతి స్కాంల నుండి బయటపడే దానిపైనే చెన్నైలో స్టాలిన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదని పార్లమెంట్ లోనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సంజయ్ గుర్తు చేశారు. డీలిమిటేషన్ పై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేశారు. గైడ్ లైన్స్ కూడా వెలువడని అంశంపై ఏది పడితే అది మాట్లాడుతూ దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలనుకుంటున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా దక్షిణాదిలో వికసించేది కమలమేనని ఉద్ఘాటించారు. తెలంగాణ లోనూ బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే గతంలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు చేపట్టబోతున్నానంటూ జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదేనని చెప్పారు. ''నేను రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో లేను. జాతీయ నాయకత్వం, మోదీగారు నాకు కేంద్ర మంత్రి బాధ్యతలు అప్పగించారు. మీడియా, సోషల్ మీడియాలో జరిగే ప్రచారాన్ని నమొద్దు. రాష్ట్ర అధ్యక్ష పదవిపై జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదే. ఎందుకంటే జాతీయ నాయకత్వం ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా అమలు చేయడమే క్రమశిక్షణ కలిగిన బీజేపీ కార్యకర్తల పని''అని పేర్కొన్నారు. తాను గతంలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశానని, కార్యకర్తలతో కలిసి అనేక పోరాటాలు చేశానని చెప్పుకొచ్చారు. 8 ఎంపీ, 8 ఎమ్మెల్యే, 3 ఎమ్మెల్సీ సీట్లతో బీజేపీ రాష్ట్రంలో బలంగా ఉందన్నారు.

# నకిలీ పురుగు మందుల విక్రయాలకు చెక్

- ప్రముఖ బ్రాండ్లతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు
- 78లక్షల 63వేలు విలువ చేసే నకిలీ పురుగు మందుల స్వాధీనం
- వివరాలు వెల్లడించిన వరంగల్ పోలీస్ కమిషనర్




**వరంగల్ మహా :** అన్నదాతలే లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు విక్రయిస్తున్న ముఠాలోని ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ తో పాటు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. కాగా ఒకరు పరారీలో వుండగా, మరోకరు ప్రస్తుతం జైలులో వున్నారు. నిందితుల నుండి పోలీసులు సుమారు 78లక్షల 63వేల రూపాయల విలువ గల గడువు తీరిన నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల తయారీ మిషనరీ, ప్రింటింగ్ సామగ్రి, రెండు కార్లు, ఆరు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు:**

1. ఇరుకుల్ల వేదప్రకాశ్ (53), మట్టెవాడ, వరంగల్.. 2. మహ్మద్ సిద్దిక్ ఆలీ (46),లక్ష్మీ పురం, వరంగల్. 3. నూక రాజేష్ ఆలియాస్ రాజు (40), సుల్తాన్‌బాద్, పెద్దపల్లి జిల్లా. 4. యల్లం సదాశివుడు(57), కరీంనగర్. 5.యం.డి రఫీక్(50), గొవిందరావుపేట, ములుగు జిల్లా. 6. ఆళ్లచేరువు శేఖర్ (37),మదుగు ,ప్రకాశం జిల్లా.ఆ.ప్ర. 7.పొదిళ్ళ సాంబయ్య (55), దుగ్గొండి,వరంగల్ జిల్లా. 8. విష్ణు వర్ధన్ (ప్రస్తుతం పరారీలో వున్నాడు). 9.ముద్దగుల ఆదిత్య (32),హైదరాబాద్ (ప్రస్తుతం జైలులో వున్నాడు).

**ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వెల్లడిస్తూ**

పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ తో కలిసి మట్టెవాడ పోలీసులు, వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి మట్టెవాడ బోడ్రాయి ప్రాంతంలోని ప్రధాన నిందితుడు ఇరుకుళ్ళ వేదప్రకాశ్ ఇంటిపై దాడి చేసి మరో ముగ్గురు నిందితులు సిద్దిక్,రాజేష్, సదాశివుడులను పోలీసులు అదుపులోకి తీసుకోని ఇంటి నుండి పెద్ద మొత్తంలో నకిలీ.. గడువు తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకొని నిందితులను మట్టెవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులను విచారించగా ప్రధాన నిందితుడైన ఇరుకుళ్ల వేదప్రకాశ్ సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో నిందితుడు స్థానికంగా వుండే పురుగు మందుల వ్యాపారస్తుల నుండి పెద్ద మొత్తంలో కాలం తీరిన పురుగు మందులను కోనుగొలు చేయడంతో పాటు స్థానిక పురుగు మందుల కంపెనీ ప్రతినిధి అయిన మరో నిందితుడు సిద్దిక్ వద్ద కొనుగొలు చేసేవాడు.




ఈ విధంగా కొనుగోలు చేసిన గడుగు తీరిన పురుగు మందులతో పాటు, మరో ఇద్దరు నిందితులైన ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్, ప్రస్తుతం జైలులో వున్న ఆదిత్యల నుండి ప్రముఖ పురుగు కంపెనీలైన దనూక, టాటా,రైల్స్, బెయర్,అడ్మాతో పాటు మరికొన్ని కంపెనీ పేర్లతో తయారు చేసిన నకిలీ పురుగు మందులను కొనుగోలు చేసేవాడు. ఈ విధంగా సేకరించిన గడువు తీరిన పరుగు మందులతో పాటు, నకిలీ పురుగు మందులను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేని మిగితా నిందితులకు విర్రయయించాడు. ఈ నకిలీ పురుగుల మందులను కొనుగొలు చేసిన నిందితులు వీటిని స్థానికంగా వున్న వ్యవసాయదారులకు విక్రయిస్తూ మోసగించేవారు. పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడితో పాటు సదాశివుడు, రాజు, ఆదిత్యలు గతంలోను పలు కేసుల్లో నిందితులుగా వున్నారు. ప్రధాన నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్‌ల గొడోల్లపై టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు దాడులు పెద్ద మొత్తం నకిలీ పురుగు మందులు, వీటి తయారికి వినియోగించే యంత్ర సామగ్రి, లేబుళ్ళు, కల్తీ విత్తనాలు, రెండు కార్లు, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కల్తీ వ్యవహారంలో నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన వరంగల్ టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్, వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్, ఇన్స్పెక్టర్లు ఎస్. రాజు, గోపి, ఎస్.ఐలు వంశీకృష్ణ, నవీన్, ఆర్.ఎస్.ఐ భాను ప్రకాశ్ , ఏ ఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్స్ సురేష్, సురేందర్, సాంబరాజు, శ్రీనివాస్, సతీష్ కుమర్, నాగరాజులను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

# హలో బీసీ ఛలో ఢిల్లీ



**మొగుళ్లపల్లి, మహా :** ఈ నెల 27 న హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జోడో యాత్ర సందర్భంగా తెలంగాణలో ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, రాష్ట్రంలో బీసీల కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షనీయమన్నారు.

# రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోంది



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మహా :** భూపాలపల్లి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి కేటీకే 6 ఇంక్లైన్ లో ఫిట్ సెక్రెటరీ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల బిల్లు ను ఆమోదించినందుకు పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి, బీసీ రిజర్వేషన్లను పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని అన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయల పై సీఎం రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ,అజ్మీరా తిరుపతి నాయక్ ,వాన్కోత్ విక్రమ్,చిరంజీవి,రాములు, రవి, భరత్,రమేష్, సది యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లాకు 58 యూనిట్ల వ్యవసాయ పరికరాలు

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్

**ములుగు, మహా :** వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ములుగు జిల్లాకు 58యూనిట్ల వ్యసాయ పనిముట్లు కేటాయించడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ శనివార ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు 16బ్యాటరీ స్ప్రేయర్లు, 16 పవర్ స్ప్రేయర్లు, 8 రోటవేటర్లు, 7 ట్రాక్టర్ డ్రాన్ ఇంప్రూవ్మెంట్స్, 4 ట్రాక్టర్లు, 2సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, 2 బ్రష్ కట్టర్స్, ఒక డ్రోన్, ఒక పవర్ టిల్లర్, ఒక పవర్ వీడర్ కేటాయించారన్నారు. ఈ వ్యవసాయ పరికరాలను మహిళా రైతులకు మాత్రమే 50శాతం రాయితీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల మహిళా రైతు సోదరీమణులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక జరగాల్సిందే – బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం

ములుగు, మహా : దేశవ్యాప్తంగా ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదంతో ముందుకు పోతున్న కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలిపాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం స్పష్టం చేశారు. శనివారం ములుగులో పార్టీ మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బలరాంతోపాటు రాష్ట్ర నాయకుడు పల్లా బుచ్చయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనే నినాదంతో భారతదేశంలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలో శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. ఈవిధానం ద్వారా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, డబ్బు ప్రలోభాలు లేకుండా ఎన్నికలు జరిగితే సమర్థవంతమైన నాయకులు ప్రజల ఓటు ద్వారా ఎన్నుకోబడుతారన్నారు. గెలిచిన తరువాత 5ఏళ్లు ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పూర్తి స్థాయిలో ఎలాంటి ఎన్నికల కోడ్ ఆంక్షలు లేకుండా పాలన కొనసాగుతుందన్నారు. ఆర్థిక, పరిపాలన భారం తగ్గి ప్రభుత్వ అధికారులు సైతం తమ పనులపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఈ ఎన్నికల వలన సుమారు రూ.1,35,000 కోట్ల రుపాయల ధనం ఆదా అవుతుందని, ఇది ఒక రాష్ట్ర




బడ్జెట్ తో సమానమని అన్నారు. స్వప్రయోజనాలను పక్కనపెట్టి ప్రజల కోసం ఏకాభిప్రాయంతో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానానికి మద్దతు పలకాలని కోరారు. పార్టీ లకు అతీతంగా యువకులు, మేధావులను భాగస్వామ్యం చేస్తూ చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒక ఎన్నిక జిల్లా కన్వీనర్ జినుకల కృష్ణాకర్ రావు, మండల కన్వీనర్ బైకాని మహేందర్, బీజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్యా జవహర్ లాల్, యస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, నాయకులు రవిరెడ్డి, ఇమ్మడి రాకేష్ యాదవ్, వైద్యుల తిరుపతి రెడ్డి, గాదం కుమార్, గుండబోయిన శ్రీహరి, లకావత్ రాజ్కుమార్, లక్ష్మి, సారన్న, రఘువీర్, ప్రశాంత్, విక్రమ్, రవితేజ, వైనాల సంపత్, అప్పని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్ట్ లు సిగ్గుచేటు



**శాయంపేట, మహా :** అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో అసెంబ్లీ ముట్టడిస్తామోనని భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు.విద్యారంగానికి రూ, 23. 108 కోట్ల నిధులు కేటాయించడంపై , విద్యాశాఖ కు మంత్రిని నియమించకపోవడంపై ప్రజా వ్యతిరేక విధానాల కు ఎక్కడ ముందస్తు నిరసనలు తెలుపుతామోనని, అసెంబ్లీ ముట్టడిస్తామోనని, ముందస్తు అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు.ప్రజా పాలన పక్కన పెట్టి ముందస్తు అరెస్టులతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను నిలిపివేసి ప్రజా పాలన చేపట్టాలని బడ్జెట్ కేటాయింపు లో అన్ని రంగాలకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తున్నామని రాబోయే కాలంలో ఇదే పునరావృతం అయితే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమన్నారు.

# ప్రజా శ్రేయస్సే - పోలీసుల కర్తవ్యం

- జిల్లా ఎస్పీ శబరిష్.. కొంగాలలో ఉచిత వైద్యశిబిరం






**ములుగు, మహా :** ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా పోలీసు శాఖ పనిచేస్తోందని, శాంతియుత వాతావరణంలో ప్రజలు జీవించేందుకు రక్షణ కల్పిస్తున్నామని, ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ స్పష్టం చేశారు. శనివారం ములుగు జిల్లా వాజేడు మండలంలోని కొంగాల గ్రామంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పరిసర ప్రాంత ప్రజలుక ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే పోలీసుల ప్రథమ కర్తవ్యం అని, ప్రజలకు నిత్యావసరాలైన విద్య, వైద్యం అందక ఎవరు ఇబ్బంది పడకూడదని పేర్కొన్నారు. ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉంటే ఆ ప్రాంత ప్రజలు అభివృద్ధివైపు అడుగులు వేస్తారని, కొంగాల వంటి సుదూర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనే సదుద్దేశంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా ఉన్నతంగా చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు గంజాయి సాగు చేయొద్దని, గంజాయి సాగు, రవాణా చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, అనుమానాస్పద వ్యక్తులు తారస పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా 100కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ వైద్యశిబిరంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మధుకుమార్, పీడియాట్రిక్ డాక్టర్ రవితేజ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, వెంకటాపురం సిఐ బండారి కుమార్, ఎస్సైలు రాజ్ కుమార్, తిరుపతి, గుర్రం కృష్ణ ప్రసాద్, సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కాగా, మెడికల్ క్యాంపుని ప్రారంభించి వెళ్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీని కొంగాల గ్రామ ఉపాధ్యాయుడు కలిసి కొందరు పిల్లలు బడికి రావడంలేదని, చెడు అలవాట్లకు బానిస అవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. స్పందించిన ఎస్పీ విద్యార్థులు, వారి తల్లి తండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. తల్లిదండ్రులు భాధ్యత గా తమ పిల్లల ను పాఠశాలకు పంపించాలని సూచించారు. చదువుని నిర్లక్ష్యం చేస్తే పిల్లల బంగారు భవిష్యత్తు పై ప్రభావం చూపుతుందని తెలిపారు.

**కోయవీరాపురం గ్రామాన్ని సందర్శించిన ఎస్పీ శబరీష్..**

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ శుక్రవారం సాయంత్రం జిల్లాలోని వాజేడు మండలం కోయ వీరాపురం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం జిల్లా పోలీసులు ఎల్లవేళలా పాటుపడుతున్నారన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచుకోవచ్చని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదేవిధంగా మావోయిస్టులకు ఎవరూ ఆశ్రయం కల్పించవద్దని, వారు చేసే సంఘ విద్రోహ చర్యలలో పాలుపంచుకోవద్దని సూచించారు. మావోలకు సహకరించడంవల్ల కుటుంబాలకు దూరమై వారితోపాటు జైలుపాలు కావాల్సివస్తుందని, చట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసి వస్తుందన్నారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని తెలిపారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలన్నారు. కాగా, ఎస్పీకి పలువురు గ్రామస్థులు సమస్యలు విన్నవించారు. కోయవీరాపురం గ్రామానికి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని, ప్రభుత్వం తరఫున రోడ్డు మంజూరు చేపించాలని కోరారు. అదేవిధంగా తమ గ్రామం పరిధిలో సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు చేయాలని, మావోయిస్టుల రాకపోకలను అరికట్టాలని, తమకు రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనీష్, వెంకటాపురం సీఐ బండారి కుమార్, ఎస్ఐలు రాజ్ కుమార్, తిరుపతి, సివిల్ మరియు సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగ్గురు చైన్‌స్నాచర్స్ తోపాటు ఒక దొంగ అరెస్టు

## పోలీసులు77.750 గ్రాముల బంగారం, 8లక్షల పది వేల నగదు స్వాధీనం




వివరాలు వెల్లడించిన సీపీ

**హన్మకొండ, మహా :** మూడు వేర్వేరు సంఘటనల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు చైన్ స్నాచర్లతో పాటు కారులో డబ్బు బ్యాగును చోరీ చేసిన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మూడు సంఘటనల్లో పోలీసులు సుమారు 4లక్షల 90వేల రూపాయల విలువగల, 77.750గ్రాముల బంగారంతో పాటు ఎనిమిది లక్షల పది వేల నగదు,ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పూర్తి వివరాలు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వెల్లడిస్తూ..**

హనుమకొండ పోలీస్ ఠాణా పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసు వివరాలు, ఈ కేసు సంబందించి పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు వరంగల్ కోట కు చెందిన చాపర్తి రాజేష్ (30) ఇస్త్రీ షాపు నిర్వహిస్తూ దీని ద్వారా వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడం నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో చైన్ స్నాచింగ్ ద్వారా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా ఈ నెల 11వ తారీకున హనుమకొండ లోని రెడ్డి కాలనీలో ఒంటరిగా వెళ్ళుతున్న ఓ మహిళ మెడలో వున్న రెండున్నర తూలాల బంగారు గొలుసును ద్విచక్ర వాహనంపై బలవంతంగా లాక్కోని అక్కడి నుండి తప్పించుకొని పోయాడు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు, సిసిఎస్ పోలీసులతో కలిసి దర్యాప్తు చేసి ప్రస్తుతం పోలీసుల వద్ద ఉన్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితుడుని శనివారం ఉదయం పెద్దమ్మగడ్డ ప్రాంతంలో అరెస్టు చేసి విచారించగా నిందితుడు గతంలో ఇదే తరహాలో నాలుగు చోరీలకు పాల్పడ్డాడని ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, మట్టెవాడ,ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. నిందితుడి నుండి సిసిఎస్ పోలీసులు సుమారు 4లక్షల 75వేల రూపాయల విలువ గల బంగారం, పది వేల రూపాయల నగదు, ఒక ద్విచక్రవాహనం, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**కాజీపేట పోలీస్ ఠాణా పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసు వివరాలు**

పోలీసులు అరెస్టు చేసిన నిందితులు తాళ్ళపల్లి సంపత్ కుమార్(39), ఐనవోలు, ప్రస్తుతం గోకుల్‌నగర్‌లో నివాసం, హనుమకొండ కు చెందినవాడు కాగా మరో నిందితడు చుక్క మురళీ (26), నడికుడ గ్రామం, హన్మకొండకు చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు. నిందితుల్లో ఒకడైన సంపత్‌కుమార్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ, వచ్చిన డబ్బులతో బెట్టింగ్ యాప్‌ల ద్వారా బెట్టింగ్ కాసి డబ్బులు నష్టపోయి ఆటో రుణానికి సంబంధించి నెలసరి వాయిదాలు కట్టకపోయాడు. దీంతో సులభంగా డబ్బు సంపాదించాలని ఈ కేసులోని మరో నిందితుడు ఇచ్చిన సలహా మేరకు ఇద్దరు నిందితులు నిన్నటి రోజున కిరాణ షాపులో బిస్కెట్ ప్యాకెట్ కొనుగోలు చేస్తున్నట్లుగా నటిస్తూ సదరు కిరణా షాపు యజమానురాలి మెడలోని రోల్డ్‌గోల్డ్ గొలుసును లాక్కోని అక్కడి నుండి ఆటోలో పారిపోయారు. ఈ ఘటనపై కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టి నేరం జరిగిన 24 గంటల లోపే నిందితులను శనివారం ఉదయం ఫాతిమా సెంటర్‌లో అరెస్టు చేసి వీరి నుండి రోల్డ్‌గోల్డ్ గోలుసుకున్న సూమారు 15వేల రూపాయల విలువ గల 2.750 గ్రాముల బంగారంతో పాటు ఒక ఆటో, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# భగత్ సింగ్ సుఖదేవ్ రాజ్ గురు వర్ధంతి వారోత్సవాలు




**రంగారెడ్డి జిల్లా, మహా :** మాస్టర్ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ సుఖదేవ్ రాజగురుల వర్ధంతి వారోత్సవాలు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమనగల్ పట్టణంలోని మాస్టర్ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ సుఖదేవ్ రాజగురుల వర్ధంతి వారోత్సవాల సందర్భంగా, శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 94వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వతంత్ర సమర యోధులు, దేశ స్వతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి, చిన్న వయసులోనే ఉరికోయ్యలను ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్ సుఖదేవ్ రాజగురు అని అన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కావాలని, విప్లవం వర్ధిల్లాలి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ, రాజకీయ ఆర్థిక సామాజిక అసమానతలు లేని దేశం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో వ్యతిరేకంగా మహనీయులంతా పోరాటం చేసారని అన్నారు. ఈ దేశ ప్రజల గుండెలలో చెరగని ముద్ర వేశారని, నేటి యువత జాతీయ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమాలు విప్లవోద్యమాలు పై పోరాటాలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ నాయకులు కర్రె సుదర్శన్, డివైఎఫ్ఐ నాయకులు వినోద్, జయరాం, సునీత, ప్రవళిక, కళాశాల ప్రిన్సిపాల్ చందు నాయక్, కళాశాల స్టాఫ్ బిక్షపతి, విశ్వం, యాదయ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఊహల లోకంలో కేసీఆర్

**మహా :** పదేళ్ళు రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దివాళా తీయించి ప్రజల చీత్కారానికి గురైనా మాజీ సీఎం కేసీఆర్ కు ఇంకా బుద్ధి రాలేదన్నారు. అసెంబ్లీ లాభీల్లో మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడిన సీతక్క కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. అధికారంలోకి వస్తామన్నది ఆయన భ్రమ అని అన్నారు. కేసీఆర్ అలానే భ్రమల్లో ఉండాలి, మేం ప్రజారంజక పాలన సాగిస్తూ ప్రజల మన్ననలను పొందుతామన్నారు. తాను ఊహల లోకంలో విహరిస్తూ బీఆర్ఎస కార్యకర్తలను కూడా ఊహల లోకంలో విహరింప చేస్తూనే కేసీఆర్ ఉండాలని సీతక్క కోరారు. అధికారం ఉంటేనే ప్రజల గురించి పట్టించుకుంటా, మాట్లాడుతా లేకపోతే పట్టించుకోను, ఎవరేమైనా నాకు సంబంధం లేదన్న విధంగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని, అలాంటి నేతను ప్రజలు ఆదరిస్తారనుకోవడం భ్రమేనని అన్నారు.




# ఇళ్లకు జీఎస్టీ.. ఎవరు కట్టాలి?

## ల్యాండ్ ఓనర్, బిల్డర్ల మధ్య సందిగ్ధం

### కొత్తవైనా, రీ-డెవలప్‌మెంట్ అయినా 5 శాతం జీఎస్టీ

హైదరాబాద్ నగరంలో గృహాలకు డిమాండ్ పెరుగుతోంది. మెరుగైన మౌలిక వసతులు, పారిశ్రామిక ప్రగతి కారణంగా కొత్త ప్రాంతాలలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. మరోవైపు ప్రధాన నగరంలో స్థలం కొరత కారణంగా గృహ నిర్మాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాత ఇళ్లను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తవి నిర్మించడం మినహా నిర్మాణదారులకు ప్రత్యామ్నాయం లేదు. ఖైరతాబాద్, అబిడ్స్, బేగంపేట, సనత్‌నగర్, ఈఎస్ఐ, బంజారాహిల్స్ వంటి ప్రాంతాల్లో ఇలాంటి రీ-డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇండిపెండెంట్ హౌస్‌లు, నాలుగైదు అంతస్తుల అపార్ట్‌మెంట్లను కూల్చేసి ఆ స్థలంలో హైరైజ్ భవనాలను నిర్మిస్తున్నారు. ఇందుకోసం భూయజమానులు, ఫ్లాట్ ఓనర్లతో బిల్డర్లు డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ చేసుకుంటారు. ఖాళీ స్థలాలను అభివృద్ధికి తీసుకుంటే 50 నుంచి 40 శాతం, ప్రాంతాన్ని బట్టి 60 శాతం ఫ్లాట్లను భూయజమానికి ఇస్తామని ఒప్పందం చేసుకుంటారు. మిగిలిన వాటినే డెవలపర్ అమ్ముకుంటాడు. కూల్చి కట్టినా, ఖాళీ ప్రదేశంలో కొత్త భవనాలు కట్టినా పూర్తయిన ఇళ్లకు వస్తు సేవల పన్ను (జీఎస్టీ) చెల్లించాల్సి ఉంటుంది. భూయజమాని వాటా కింద వచ్చిన జీఎస్టీ ఎవరు చెల్లించాలనే అంశంపై ల్యాండ్ ఓనర్లకు, బిల్డర్లు మధ్య వాగ్వాదం నెలకొంటుంది. డెవలపర్ చెల్లించాలని భూయజమాని, ల్యాండ్ ఓనరే కట్టాలని బిల్డర్ల మధ్య సందిగ్ధం నెలకొంది. భవనం కట్టడంతో స్థలం విలువ పెరిగిందని, దీంతో 5 శాతం జీఎస్టీ చెల్లించాలని ప్రభుత్వం బిల్డర్‌కు నోటీసులు పంపిస్తుంది. వాస్తవానికి కొత్తవైనా, పాతవైనా భవనానికి జీఎస్టీ చెల్లించాల్సిన బాధ్యత బిల్డర్‌దే. కాకపోతే భూయజమాని, కస్టమర్ల నుంచి బిల్డర్ జీఎస్టీ వసూలు చేసి కట్టాల్సింది డెవలపరే.

# ట్విటర్ పిట్ట వేలం

## భారీ ధర పలికిన లోగో

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విటర్(ప్రస్తుతం 'ఎక్స్').. ఈ పేరు వినగానే మొదటి గుర్తుకొచ్చేంది దాని ఫేమస్ బర్డ్ లోగో. అదేనండి 'ట్విటర్ పిట్ట'. ట్విటర్‌ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన తర్వాత దాని పేరును 'ఎక్స్'గా మార్చి శాన్‌ఫ్రాన్సిస్కో ప్రధాన కార్యాలయం నుంచి పాత బర్డ్ లోగోను తొలగించారు. ఇప్పుడా బర్డ్ లోగోను వేలానికి ఉంచగా భారీ ధర పలికింది. ట్విటర్ బర్డ్ లోగోను ఆర్ఆర్ ఆక్షన్ అనే సంస్థ ద్వారా వేలంలో అమ్మకానికి పెట్టారు. ఈ వేలంలో 34,375 డాలర్లకు (భారతీయ కరెన్సీలో సుమారు రూ.30 లక్షలు) అజ్ఞాత వ్యక్తి దీన్ని కొనుగోలు చేశారు. 12 అడుగులు 9 అడుగులు (3.7 మీటర్లు 2.7 మీటర్లు) కొలతలు, 560 పౌండ్ల (254 కిలోలు) బరువు ఉన్న ఈ బర్డ్ లోగో 34,375 డాలర్లకు అమ్ముడుపోయిందని ఆర్ఆర్ ఆక్షన్ తెలిపింది. అయితే కొన్నదెవరనేది మాత్రం వెల్లడించలేదు.

ట్విటర్‌ను 2022లో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ కొనుగోలు చేశారు. దీని కోసం ఆయన 44 బిలియన్ డాలర్లు చెల్లించారు. అయితే, కొనుగోలు తర్వాత ప్రకటనలను నిలుపుకోవడంలో ట్విటర్ ఇబ్బందులను ఎదుర్కొంది. దీంతో ఇందులో ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్లతో సహా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను గణనీయంగా వెనక్కితీసుకున్నారు. ట్విటర్‌ను 'ఎవ్రీథింగ్ యాప్'గా మార్చాలన్న లక్ష్యంతో దీన్ని ఆయన 'ఎక్స్'గా మార్చేశారు. ట్విటర్‌ను 'ఎక్స్'గా మార్చేసిన తర్వాత పాత లోగోలు, జ్ఞాపికలు, ఆఫీస్ ఫర్నిచర్, కిచెన్వేర్ వంటి పలు వస్తువులను మస్క్ ఇప్పటికే వేలంలో విక్రయించేశారు. ఇలా వేలంలో భారీ ధరలు పలికిన ఇతర టెక్ వస్తువులలో యాపిల్ కంప్యూటర్ సంస్థకు చెందిన పలు వస్తువులు ఉన్నాయి.

# 24 ఏళ్లకే ఐపీఎల్ వేలంలో..

## ఈ బ్యూటీ ముందు కావ్య కూడా దిగదుడుపే!



క్రికెట్ ప్రేమికులందరూ ఎదురు చూస్తున్న.. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 (IPL 2025) ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్ కోల్‌కతా నైట్‌రైడర్స్ (KKR), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (RCB) మధ్య జరగనుంది. ఐపీఎల్ కేవలం క్రికెట్ అభిమానులను మాత్రమే కాకుండా.. అన్ని రంగలవారిని ఆకర్షిస్తోంది. ఆటకు అందం తోడైతే.. ఆ కిక్కే వేరు. ఐపీఎల్ అంటే ప్రీతి జింటా, కావ్య మారన్ పేర్లు మాత్రమే కాదు.. ఇప్పుడు 'జాహ్నవి మెహతా' (Jahnavi Mehta) పేరు కూడా ఎక్కువగా వినిపిస్తోంది. ఇంతకీ ఈమె ఎవరు?, ఈమె నెట్‌వర్త్ ఎంత? అనే వివరాలను ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం.

### ఎవరీ జాహ్నవి మెహతా?

జాహ్నవి మెహతా తల్లి ప్రముఖ నటి 'జూహి చావ్లా', తండ్రి ఫేమస్ బిజినెస్ మ్యాన్ 'జయ్ మెహతా'. అయితే 24 ఏళ్ల వయసులోనే జాహ్నవి ఐపీఎల్ వేలంపాటలతో సహా ప్రధాన కార్యక్రమాల్లో పాల్గొంటూ సుపరిచితురాలుగా మారింది. ముఖ్యంగా ఈమె తన తండ్రి సహ యాజమాన్యంలోని కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ ఫ్రాంచైజీలో ఎక్కువగా పాల్గొంటోంది. 2025 వేలానికి హాజరై, జట్టుతో తన సంబంధాన్ని.. కేకేఆర్ కార్యకలాపాల నిర్వహణలో ఆమె పాత్రను మరింత పటిష్టం చేసుకుంది. క్రికెట్ అంటే కేవలం వ్యాపారం మాత్రమే కాదు, జాహ్నవికి ఇష్టం కూడా. ఈ కారణంగానే ఈమె కేకేఆర్ జట్టును ఫాలో అవుతూ వచ్చింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ ఫ్రాంచైజీలో భాగస్వామిగా ఉన్న షారుఖ్ ఖాన్ పిల్లలు సుహాన్ ఖాన్, ఆర్యన్ ఖాన్ ఇప్పటికి కూడా కేకేఆర్ జట్టు బాధ్యతలలోకి నేరుగా ప్రవేశించలేదు. కానీ జాహ్నవి మాత్రం తన తెలివితేటలతో.. కేకేఆర్ జట్టుకు సంబంధించిన కీలక వ్యవహారాలను చూసుకుంటోంది.

### నెట్‌వర్త్ ఎంతంటే?

జాహ్నవి స్కూల్ చదువు ఇంగ్లండ్‌లోనే అక్కడి చాటర్ హౌస్ స్కూల్లో సాగింది. అంతకుముందు ముంబైలోని ధీరూబాయి అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్లో చదివింది. కొలంబియా యూనివర్శిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి జాహ్నవి మెహతా.. వేలకోట్ల సామ్రాజ్యానికి వారసురాలు. ఈమె ఆస్తి ఏకంగా రూ.4,000 కోట్ల కంటే ఎక్కువ అని తెలుస్తోంది. ఈమె తండ్రి జయ్ మెహతా.. తన మామ నాంజీ కాళిదాస్ మెహతా స్థాపించిన బహుళజాతి సమ్మేళన సంస్థ అయిన మెహతా గ్రూప్ ఛైర్మన్. ఈ సంస్థ ప్యాకేజింగ్, హార్టికల్చర్, సిమెంట్, నిర్మాణ సామగ్రి వంటి విభిన్న రంగాల కలయిక. నెట్‌వర్త్ ఎంతంటే? జాహ్నవి స్కూల్ చదువు ఇంగ్లండ్‌లోనే అక్కడి చాటర్ హౌస్ స్కూల్లో సాగింది. అంతకుముందు ముంబైలోని ధీరూబాయి అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్లో చదివింది. కొలంబియా యూనివర్శిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి జాహ్నవి మెహతా.. వేలకోట్ల సామ్రాజ్యానికి వారసురాలు. ఈమె ఆస్తి ఏకంగా రూ.4,000 కోట్ల కంటే ఎక్కువ అని తెలుస్తోంది. ఈమె తండ్రి జయ్ మెహతా.. తన మామ నాంజీ కాళిదాస్ మెహతా స్థాపించిన బహుళజాతి సమ్మేళన సంస్థ అయిన మెహతా గ్రూప్ ఛైర్మన్. ఈ సంస్థ ప్యాకేజింగ్, హార్టికల్చర్, సిమెంట్, నిర్మాణ సామగ్రి వంటి విభిన్న రంగాల కలయిక.


# గ్రోక్ వివాదం.. స్పందించిన మస్క్

సోషల్ మీడియాలో ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తున్న పేరు 'గ్రోక్'. యూజర్లను తిడుతూ.. అసభ్య పదజాలాన్ని ఉపయోగిస్తూ ఎంతోమందిని ఆకర్షించిన ఈ ఏఐ చాట్‌బాట్ ఒక వినియోగదారునికి ప్రత్యుత్తరం ఇస్తూ హిందీలో అసభ్య పదాలను ఉపయోగించడం ద్వారా భారతదేశ డిజిటల్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది. ప్రశ్న ఏదైనా, హాస్యాస్పదమైన సమాధానాల కోసం అసభ్య పదాలను వినియోగిస్తున్న గ్రోక్.. రాజకీయాలు, రాజకీయ వ్యక్తులు, క్రికెట్, గాసిప్, బాలీవుడ్‌తో సహా ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వడం ప్రారంభించింది. దీంతో వివాదం ముదిరింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎలాన్ మస్క్ గ్రోక్ భారతదేశంలో సెన్సేషన్ సృష్టిస్తోంది అని బీబీసీ పేర్కొంది. దీనిపై మస్క్ స్పందిస్తూ.. బిగ్గరగా నవ్వుతున్న ఒక ఎమోజీ యాడ్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతోంది. నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు. అసభ్య పదజాలంతో వినియోగదారులకు సమాచారం అందిస్తున్న.. గ్రోక్‌పై కేంద్రం సీరియస్ అయింది. దీంతో రెచ్చగొట్టే తరహా సమాచారాన్ని గ్రోక్ యూజర్లకు ఎందుకు అందిస్తోందంటూ ఎక్స్‌ను తాజాగా కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వశాఖ ఆరా తీసింది. మరీ ముఖ్యంగా హిందీ భాషను అలా దుర్వినియోగపరుస్తోందని అడిగింది. అయితే.. ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని, తమ వివరణకు కొంత సమయం ఇవ్వాలని అవతలి నుంచి సమాధానం వచ్చినట్లు సమాచారం. ఆ వివరణ ఆధారంగా.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు చేపట్టాలని హెచ్చరించి సరిపెట్టడమా? లేదంటే చర్యలు తీసుకోవడమా? ఉంటుందని మంత్రిత్వ శాఖ వర్గాలు చెబుతున్నాయి.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# చైనా దురాక్రమణను భారత్ అంగీకరించబోదు: కేంద్రం స్పష్టం



**న్యూఢిల్లీ:** చైనా దుందుడుకు వ్యవహారశైలిపై భారత్ మరోమారు మండిపడింది. భారత్‌కు చెందిన భూభాగాన్ని చైనా ఆక్రమించడాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేసింది. ఇటీవల చైనా రెండు కొత్త కౌంటీలను సృష్టించింది. వీటిలో కొంత ప్రాంతం భారత్‌లోని లడఖ్‌లో ఉంది. దీనిపై భారత్ బలమైన నిరసనను వ్యక్తం చేస్తున్నట్లు పార్లమెంటులో పేర్కొంది. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ స్పందిస్తూ.. భారత భూభాగాన్ని చైనా అక్రమంగా ఆక్రమించడాన్ని భారత ప్రభుత్వం ఎప్పుడూ అంగీకరించలేదని, ఆ దేశపు కొత్త కౌంటీల ఏర్పాటు.. భారతదేశ సార్వభౌమాధికారానికి సంబంధించిన దీర్ఘకాల వైఖరిని ప్రభావితం చేయబోదన్నారు. చైనా పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణను భారత్ చట్టబద్ధం చేయబోదన్నారు. లడఖ్‌లోని భారత భూభాగాన్ని కలుపుకొని హోటాన్ ప్రావిన్స్‌లో చైనా రెండు కొత్త కౌంటీలను సృష్టించడం గురించి ప్రభుత్వానికి తెలుసా? అయితే ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ఏ వ్యూహాత్మక, దౌత్యపరమైన చర్యలు తీసుకుందో తెలపాలని సంబంధిత మంత్రిత్వ శాఖను అడిగినప్పుడు సింగ్ ఈ సమాధానం చెప్పారు. చైనాలోని హోటాన్ ప్రావిన్స్‌లో రెండు కొత్త కౌంటీల ఏర్పాటుకు సంబంధించి చైనా చేసిన ప్రకటన గురించి భారత ప్రభుత్వానికి తెలుసని, ఈ కౌంటీల అధికార పరిధిలోని కొన్ని ప్రాంతాలు భారతదేశంలోని లడఖ్ కేంద్రపాలిత ప్రాంతం పరిధిలోకి వస్తాయన్నారు. సరిహద్దు ప్రాంతాలలో చైనా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోందని కూడా ప్రభుత్వానికి కూడా తెలుసునని ఆయన అన్నారు. దీనిని నివారించేందుకే భారత ప్రభుత్వం సరిహద్దు ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. తద్వారా భారత్ తన వ్యూహాత్మక, భద్రతా అవసరాలను మెరుగుపరుచుకుంటుందన్నారు.

# బంగ్లాలో మళ్లీ అల్లర్లు?

## సైనికుల పహారాకు ఆదేశాలు



బంగ్లాదేశ్(Bangladesh)లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయినప్పటి నుంచి ఆ దేశంలో అశాంతి, హింసాయుత ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. సాధారణ పరిస్థితులు ఇప్పట్లో నెలకొనేలా కనిపించడం లేదు. తాజాగా బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ రాజధాని ఢాకాలో సైనికులను మోహరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. గత కొన్ని వారాలుగా దేశంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఆర్మీ ఇటువంటి ఆదేశాలు జారీ చేసి ఉండవచ్చని విశ్లేషకులు అంటున్నారు. అలాగే తిరిగి అల్లర్లు జరిగే అవకాశం ఉందనే అనుమానంతోనే ఇటువంటి ఆదేశాలు జారీ అయ్యాయని కూడా చెబుతున్నారు. నార్త్‌ఈస్ట్ న్యూస్ నివేదిక ప్రకారం బంగ్లాదేశ్ సైన్యం ఇప్పటికే ధాకా(Dhaka) చేరుకుంది. భారీ సంఖ్యలో సాయుధ వాహనాలు, 100 మంది సైనికులను తొలుత ఢాకాలో మోహరించినట్లు సమాచారం. 9వ డివిజన్ సైనికులు కూడా ఢాకాకు చేరుకుంటున్నారని తెలుస్తోంది. ఇటీవల జరిగిన రెండు ఘటనలను దృష్టిలో ఉంచుకుని సైన్యం ఇటువంటి చర్యలు చేపట్టిందని భావిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం గ్రామీణాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖ సలహాదారు ఆసిఫ్ మహమూద్ షాజిబ్ భూయాన్‌కు చెందిన పాత వీడియో ఒకటి బయటపడింది. అందులో అతను ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్‌జమాన్ సమక్షంలో బంగ్లాదేశ్ పగ్గాలను ముహమ్మద్ యూనస్(Muhammad Yunus)కు అప్పగించడానికి అయిష్టంగానే అంగీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదేవిధంగా విద్యార్థి నేత హస్నత్ అబ్దుల్లా మార్చి 11న జనరల్ జమాన్‌తో రహస్య భేటీ తర్వాత సైన్యానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ బంగ్లాదేశ్ రాజకీయాల్లోకి తిరిగి వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తుందని ఆర్మీ చీఫ్ అనడం హస్నత్ అబ్దుల్లాకు నచ్చలేదని అంటున్నారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న నేతలకు, ఆర్మీ చీఫ్‌కు మధ్య సయోధ్య లేనట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌లో పరిస్థితులను నియంత్రించాలని ఆర్మీ చీఫ్ యూనస్ నిరంతరం ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారని సమాచారం. ఇలాంటి పరిస్థితిలో ఆర్మీ చీఫ్ మరోసారి షేక్ హసీనా అవామీ లీగ్‌కు మార్గం సుగమం చేస్తున్నారని విద్యార్థి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో రాబోయే ఉద్యమాన్ని ఎదుర్కొనేందుకు ఆర్మీ చీఫ్ సన్నాహాలను ప్రారంభించారని సమాచారం.

# వారానికి 70 గంటల పని

## మొదటిసారి స్పందించిన సుధామూర్తి



వారానికి 70 గంటలు పనిచేయాలని చెప్పిన ఇన్ఫోసిస్ నారాయణమూర్తి మాటలు ఎంత దుమారం రేకెత్తించాయో అందరికీ తెలుసు. ఈ వ్యాఖ్యలపై రాజ్యసభ ఎంపీ 'సుధామూర్తి' ఇండియా త్రూ ది ఐస్ ఆఫ్ ఇట్స్ ఐకాన్స్ కార్యక్రమంలో మాట్లాడారు. ఏదైనా పనిని అంకిత భావంతో చేయాలని సంకల్పించినప్పుడు.. సమయంతో పని ఉండటం. నారాయణమూర్తి డబ్బు లేకుండా, అంకితభావంతో పనిచేసే సహోద్యోగులతో ఇన్ఫోసిస్‌ను నిర్మించాలని నిర్ణయించుకున్నారు. వారందరూ వారానికి 70 గంటలు, కొన్నిసార్లు అంతకంటే ఎక్కువ పనిచేసినప్పుడే అది సాధ్యమైంది. పని గంటలు చూసుకుని ఉంటే.. ఇన్ఫోసిస్ ఈ స్థాయికి వచ్చి ఉండేది కాదు. ఇన్ఫోసిస్ ఈ రోజు ఈ స్థాయికి వచ్చిందంటే.. దీని వెనుక మాయ, మంత్రమో ఏమీ లేదు. కేవలం పూర్తి స్థాయిలో కష్టపడి పనిచేయడం వల్లనే అది సాధ్యమైంది. అదృష్టం కొంత, సరైన సమయం, సరైన స్థలం వంటివన్నీ ఇన్ఫోసిస్ ఎదగడానికి కారణమయ్యాయని సుధామూర్తి పేర్కొన్నారు.

### నా భర్త మాత్రమే కాదు..

నా భర్త మాత్రమే కాదు.. కొందరు జర్నలిస్టులు, వైద్యులు, ఇతర రంగాలలోని వారు కూడా వారానికి 90 గంటలు కూడా పనిచేశారని సుధామూర్తి పేర్కొన్నారు. నారాయణమూర్తి ఇన్ఫోసిస్‌లో బిజీగా ఉన్నప్పుడు.. నేను ఇంటిని, నా పిల్లలను చూసుకోవడంలో సమయం కేటాయించాను, కాలేజీలో కంప్యూటర్ సైన్స్ బోధించడం కూడా ప్రారంభించానని సుధామూర్తి అన్నారు. ఏదైనా పనిచేయాలనుకున్నప్పుడు.. నాకు సమయం లేదు అని అనుకోకూడదు. పని చేస్తూ.. ఆ పనిని ఆస్వాదించాలి. కాబట్టి నేను ఎప్పుడూ కొత్త మార్గాలను అన్వేషిస్తూ బిజీగా ఉంటాను. నా పిల్లలు విదేశాలకు వెళ్ళినప్పుడు.. ఓవర్ టైమ్ కూడా పని చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం నా భర్త కంటే బిజీగా ఉంటాను. దీనిని నారాయణమూర్తి కూడా మద్దతు ఇస్తుంటారు. ప్రతి విజయవంతమైన మహిళ వెనుక, ఒక అవగాహన కలిగిన పురుషుడు ఉంటాడు. కాబట్టి.. మూర్తి పనిచేస్తున్నప్పుడు నేను ఆయనకు మద్దతు ఇచ్చాను. నేను పనిచేస్తున్నప్పుడు మూర్తి మద్దతు ఇస్తున్నారు. దీనినే నేను జీవితం అని పిలుస్తానని సుధామూర్తి పేర్కొంది. ధనవంతులకైనా, పేదవారికైనా, అందమైనవారికైనా, వికారమైనవారికైనా.. అందరికీ దేవుడు 24 గంటలు మాత్రమే ఇచ్చాడు అని ఆమె చెప్పింది. దానిని ఎలా ఖర్చు చేయాలనేది పూర్తిగా మీ ఇష్టం మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. మీకు మీరు చేసే పనిమీద ఆసక్తి ఉంటే.. మీ భాగస్వామి కూడా దానికి తప్పకుండా మద్దతు ఇవ్వాలి అని సుధామూర్తి స్పష్టం చేసింది.

# అప్పుడు కూడా జడ్జి యశ్వంత్ ఇంట్లో నోట్ల కట్టల కుప్ప!



**న్యూఢిల్లీ:** జస్టిస్ యశ్వంత్ వర్మ.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన పేరు. భారీ అవినీతి ఆరోపణ నడుమ యశ్వంత్ పేరు ఇప్పుడు ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న యశ్వంత వర్మ ఇంట్లో ఇటీవల అగ్ని ప్రమాదం జరగ్గా, అక్కడ పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించాయని ఒకవైపు ఆరోపణలు.. వీటి విలువ కోట్ల రూపాయిలు ఉంటుందని మరొవైపు నుంచి అంచనాలు. ఒకవైపు జస్టిస్ ఇంట్లో ఏమీ నగదు దొరకలేదని ఢిల్లీ అగ్నిమాపక చీఫ్ అన్నట్లు ఒకవైపు, తాను అనలేదని మరొకవైపు. ఇవే వార్తలు చక్కర్లు కొడుతున్నాయని గత రెండు రోజుల నుంచి. అంటే ఈ కేసుపై సమగ్ర దర్యాప్తు జరిగితేనే అసలు విషయం బయటకురాదు. న్యాయవవస్థలో ఉన్న ఒక జడ్జిపై ఆరోపణ వచ్చినప్పుడు దాన్ని 'లెక్క సరిచేసుకునే' బాధ్యత సదరు జడ్జిపై కూడా ఉంటుంది. ఇప్పటివరకూ జస్టిస్ యశ్వంత్ వర్మ నుంచి ఒక్క మాట పెదవి దాటలేదు. మౌనం పాటిస్తున్నారా.. వెనుక ఉండి ఏమైనా నడిపిస్తున్నారా అనేది కూడా ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది.

### 2018లోనే వర్మపై సీబీఐ ఎఫ్ఐఆర్..!

తాజాగా జరిగింది ఒకటైతే,. 2018లో జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదైంది. సింబాలి సుగర్ మిల్స్ కుంభకోణానికి సంబంధించి యశ్వంత్‌పై కేసు ఫైల్ చేసింది సీబీఐ. దానికి ఆ సమయంలో యశ్వంత్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా వ్యవహరించారు. ఆ సమయంలో యశ్వంత్ వర్మ ఇంట్లో లెక్కల్లో చూపని భారీ నగదు దొరకడంతో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అయితే 2012 సంవత్సరంలో జనవరి, మార్చి నెలల మధ్యలో ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్(ఓబీసీ)కి సింభోలి షుగర్ మిల్స్ వందల కోట్లలో టోకరా వేసి ఘటన అప్పట్లో సంచలనమైంది.. సదరు బ్యాంకును మోసం సుమారు రూ. 148.59 కోట్లను అక్రమ మార్గంలో సింభోలి షుగర్ మిల్స్ ఖాతాలోకి మళ్లించారు. 5వేలు మంది రైతులకు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి బ్యాంక్ రుణానికి వెళ్లి, ఆ రైతుల పేర్లతో తప్పుడు పత్రాలు (కేవైసీ) సృష్టించి మోసానికి తెరలేపారు సింభోలి షుగర్ మిల్స్.

# బాక్సాఫీస్ రికార్డులను సింగిల్ హ్యాండ్‌తో బ్రేక్ చేసిన స్టార్ హీరోయిన్

ఇన్నాళ్లూ బాలీవుడ్ బాక్సాఫీస్‌ని ఏలిన మగమహారాజులు ఎవరంటే ఠక్కున గుర్తొచ్చేది ముగ్గురే ముగ్గురు ఖాన్లు. వారు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్. వీళ్లంతా గ్లోబల్ బాక్సాఫీస్ దగ్గర రూ.7 వేల కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టిన సినీ దిగ్గజాలు. కానీ ఇప్పుడు ఒక లేడీ సూపర్ స్టార్ వారి రికార్డులను బ్రేక్ చేసింది. ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు కల్కి 2898 AD సినిమాలోని 'సుమతి' పాత్రతో మన తెలుగు వారందరికీ పరిచయమైన దీపికా పదుకొణె. ఏకంగా రూ.10,200 కోట్ల ప్రపంచవ్యాప్త వసూళ్లతో, ఇండియన్ సినిమా హిస్టరీలోనే హైయెస్ట్ గ్రాసింగ్ యాక్టర్‌గా రికార్డ్ సృష్టించింది. ఖాన్లనే కాదు, అక్షయ్ కుమార్, ప్రియాంక చోప్రా లాంటి టాప్ స్టార్స్‌ని కూడా వెనక్కి నెట్టేసింది దీపికా. ఆమెకు ఈ స్టార్‌డమ్ ఒక్క రోజులో రాలేదు. చాలా కష్టపడింది, ఎన్నో మెట్లు ఎక్కింది. మొదట లిరిల్ సోప్ యాడ్‌లో మెరిసింది, ఆ తర్వాత మోడల్‌గా ఫుల్ బిజీ అయిపోయింది. 2005లో లాక్మే ఫ్యాషన్ వీక్‌లో తన ర్యాంప్ వాక్ డెబ్యూతో అందరి దృష్టినీ ఆకర్షించింది. 2006 కింగ్‌ఫిషర్ క్యాలెండర్‌లో కనిపించి యూత్‌కి క్రష్ అయిపోయింది. 2007లో షారుఖ్ ఖాన్‌తో కలిసి "ఓం శాంతి ఓం" సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, తిరుగులేని స్టార్‌గా ఎదిగింది. దాదాపు 18 ఏళ్లుగా ఇండస్ట్రీని రూల్ చేస్తోంది ఈ బ్యూటీ. దీపికా పదుకొణె తన సినిమాలతో ప్రపంచవ్యాప్తంగా అక్షరాలా రూ.10,200 కోట్ల వసూళ్లు రాబట్టి సంచలనం సృష్టించింది. ఇందులో భారతీయ సినిమాల ద్వారా రూ.8,000 కోట్లు, హాలీవుడ్ డెబ్యూ 'XXX: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' ద్వారా రూ.2,200 కోట్లు వసూలు చేసింది. ఈ భారీ బాక్సాఫీస్ నంబర్లతో దీపికా పదుకొణె.. షారుఖ్ ఖాన్ (రూ.9,000 కోట్లు), అక్షయ్ కుమార్ (రూ.8,300 కోట్లు), సల్మాన్ ఖాన్ (రూ.7,500 కోట్లు), ప్రియాంక చోప్రా (రూ. 6,000 కోట్లు) వంటి స్టార్ హీరో హీరోయిన్లను సైతం వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరుకుంది.



### ఈ సినిమాలతోనే రికార్డు

దీపికా పదుకొణె రికార్డులకు ప్రధాన కారణం ఆమె నటించిన బ్లాక్ బస్టర్ చిత్రాలే. ఆమె నటించిన 'పఠాన్ (రూ.1,050)', 'జవాన్ (రూ.1,150 కోట్లు)' సినిమాలు ఒక్కొక్కటి రూ.1,000 కోట్లకు పైగా వసూలు చేసి సంచలనం సృష్టించాయి. 'కల్కి 2898 AD' చిత్రం కూడా రూ.1,000 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. 'ఫైటర్' చిత్రం రూ.344.46 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. 'సింగం ఎగైన్' చిత్రం కూడా భారీ అంచనాలతో విడుదలై రూ.389.64 కోట్లు కొల్లగొట్టింది. వీటితో పాటు మరికొన్ని సినిమాల విజయమే దీపికను టాప్ ప్లేస్‌లో నిలబెట్టాయి. చాలా సినిమాల్లో దీపికా మల్టీస్టారర్స్‌లో భాగమైనా, "పద్మావత్" (రూ.585 కోట్ల ప్రపంచవ్యాప్త వసూళ్లు) లాంటి సోలో హిట్లతో తన సత్తా చాటింది. ఇప్పుడు రోహిత్ శెట్టి కాప్ యూనివర్స్‌లో ఫస్ట్ ఫీమేల్ లీడ్ మూవీ "లేడీ సింగం"తో మళ్లీ హిస్టరీ క్రియేట్ చేయడానికి సిద్ధమైపోయింది. ఈ సినిమాతో తన రికార్డు మరింత పెరగడం ఖాయం.

## ఎంపురాన్.. ఇది అందరి సినిమా: మోహన్‌లాల్



మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ కాంబోలో తెరకెక్కిన భారీ చిత్రం 'L2E: ఎంపురాన్'. ఈ చిత్రాన్ని ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మురళీ గోపి కథను అందించారు. ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా మార్చి 27న మలయాళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో శనివారం నాడు చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడుతూ.. 'మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న దిల్ రాజు గారికి థాంక్స్. 47 ఏళ్లుగా ఈ సినీ ఇండస్ట్రీలో నా ప్రయాణంలో తెలుగు చిత్ర సీమతో ఎంతో అనుబంధం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు గారితో నటించే అదృష్టం నాకు కలిగింది. తెలుగు ప్రేక్షకులు చూపించే ప్రేమ ఇంకెక్కడా దొరకదు. ఇండియాలోనే టాలీవుడ్ ది బెస్ట్ ఇండస్ట్రీగా ఉంది. కేరళలో మేం అన్ని భాషల చిత్రాలను చూస్తాం. ఇప్పుడు మా సినిమాల్ని కూడా అన్ని భాషల వాళ్లు చూస్తున్నారు. ఇప్పుడు మేం పాన్ ఇండియా వైడ్‌గా చిత్రాలను చేస్తున్నాం. సినీ లవర్స్ అందరి కోసం మేం మూవీస్ తీస్తున్నాం. పృథ్వీరాజ్ ఈ చిత్రంతో తెరపై అద్భుతం చేశారు. మేం ముందుగా లూసిఫర్‌ను మూడు పార్టులుగా తీయాలని అనుకున్నాం. ఎంపురాన్ బ్లాక్ బస్టర్ అయితే.. మూడో పార్ట్‌తో మళ్లీ వస్తాం. రెండేళ్లుగా ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డాం. సుజిత్ కెమెరా వర్క్ అద్భుతంగా ఉంటుంది. పాలిటిక్స్, యాక్షన్, ఎమోషన్స్, ఎంటర్టైన్మెంట్ ఇలా అన్ని రకాల అంశాలు ఈ చిత్రంలో ఉంటాయి. అందరినీ అలరించేలా మా సినిమా ఉంటుంది. మార్చి 27న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.



### ఆ సీన్ చేసి 2 రోజులు ఏడ్చిన స్టార్ హీరోయిన్..

ఈ నటి చాలా సినిమాలు చేసింది, కానీ ఎప్పుడూ గుర్తింపు పొందలేదు. ఈ నటి ప్రతిభను ఎవరూ చూడలేదు. చేసినా ఏ సినిమా కూడా క్లిక్ కాలేదు. కానీ ఆ నటికి బంపర్ అవకాశం వచ్చింది. ఆ సినిమా వల్ల ఆమె రాత్రికి రాత్రే స్టార్ అయిపోయింది. ఆమె రాత్రికి రాత్రే ఫేమస్ అయిపోయింది. దానికి కారణం ఆ ఒక్క సీన్. సన్నివేశం నుండి ఆ నటి ప్రసిద్ధి చెందింది. కానీ ఆ షూట్ అయిపోయిన తర్వాత, ఆమె 2 రోజులు పాటు ఆ నటి ఏడ్చింది. కన్నీళ్లు పెట్టుకుంటూ బాధ పడింది. ఇంతకీ ఆ నటి ఎవరు ? ఆమె ఏ సీన్ లో నటించింది ? ఇక్కడ చూద్దాం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన యాక్షన్-థ్రిల్లర్ చిత్రం యానిమల్‌లో జోయా పాత్రకు నటి త్రిప్తి దిమ్రీ చాలా విమర్శలను ఎదుర్కొంది. అది వారిని చాలా ప్రభావితం చేసింది. ఆమె వరుసగా 2-3 రోజులు ఏడ్చినట్లు తెలిపింది. సోషల్ మీడియాలో తన గురించి ఏమి రాస్తున్నారో వారికి అర్థం కాలేదు. ఇటీవలి ఇంటర్వ్యూలో, తృప్తి దిమ్రి విమర్శలను తాను ఎలా ఎదుర్కొన్నానో అనే దాని గురించి మాట్లాడింది, కొన్నిసార్లు ఏడ్చానని చెప్పింది.

## క్రీడా వార్తలు | SPORTS NEWS





# రాయల్ ఛాలెంజర్స్ ఫస్ట్ విక్టరీ

### రఫ్ఫాడించిన విరాట్ కోహ్లీ, సాల్ట్.. ఖంగుతిన్న కోల్ కతా నైట్ రైడర్స్


**మహా:** 2025 ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు శుభారంభం చేసింది. ఓపెనింగ్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 7 వికెట్ల తేడాతో నెగ్గింది. 175 పరుగుల లక్ష్య ఛేదనను ఆర్సీబీ 16.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్లు విరాట్ కోహ్లీ (59* పరుగులు), ఫిల్ సాల్ట్ (56 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. కోల్‌కతా బౌలర్లలో నరైన్, వరుణ్ చక్రవర్తి, వైభవ్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు .

**విరాట్ కోహ్లీ దంచికొట్టాడు**


ఛేదనను ఆర్సీబీ ఘనంగా ప్రారంభించింది. ఓపెనర్లు విరాట్, సాల్ట్ బౌండరీలతో చెలరేగిపోయారు. ఒక్కొక్క బౌలర్‌ను టార్గెట్ చేస్తూ ఎడాపెడా బాదేశారు. ఇద్దరి విధ్వంసం వల్ల ఆర్సీబీ 5 ఓవర్లలోనే 70 స్కోర్ దాటింది. ఈ క్రమంలోనే ఫిల్ సాల్ట్ హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. ఇక 95 పరుగుల వద్ద తొలి వికెట్ పడింది. వరుణ్ కేకేఆర్‌కు తొలి బ్రేక్ ఇచ్చాడు. కానీ, అప్పటికే కోల్‌కతాకు జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోయింది. వన్ డౌన్‌లో వచ్చిన దేవదత్ పడిక్కల్ (10) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగినా, కెప్టెన్ రజత్ పటిదార్ (34 పరుగులు, 16 బంతుల్లో), విరాట్‌తో కలిసి భాగస్వామ్యం నెలకొల్పాడు. చూడ చక్కనైన షాట్లతో ఆకట్టుకున్నాడు. చివర్లో పటిదార్‌ను వైభవ్ అరోరా ఔట్ చేశాడు. చివర్లో లియమ్ లివింగ్‌స్టోన్ (15*)తో కలిసి విరాట్ మిగిలిన పని పూర్తి చేశాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ఓపెనర్ క్వింటన్ డికాక్ (4) విఫలమైనా, కెప్టెన్ అజింక్యా రహానే (56 పరుగులు; 31 బంతుల్లో: 6x4, 4x6) సూపర్ హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. సునీల్ నరైన్ (44 పరుగులు), అంగరిశ్ రఘువంశీ (30 పరుగులు) రాణించారు. టాపార్డర్ రఫ్ఫాడించడం వల్ల జట్టు స్కోర్ 100 దాటింది. దీంతో స్కోర్ 200 దాటడం ఖాయమని భావించారు. కానీ, ఆర్సీబీ బౌలర్లు అనూహ్యంగా పుంజుకున్నారు.

# తారలు దిగొచ్చిన వేళ..

## అంగరంగ వైభవంగా.. అట్టహాసంగా..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) 2025 ఆరంభ వేడుకలు అట్టహాసంగా సాగాయి. కోల్‌కతాలోని ప్రఖ్యాత ఈడెన్ గార్డెన్స్ మైదానంలో బాలీవుడ్ సెలబ్రిటీలు తమ ఆట, పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్(కేకేఆర్) జట్టు సహ యజమాని, బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ మైదానంలో సందడి చేశఋాడు. కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) సారథి రజత్ పాటిదార్‌లతో కాసేపు ముచ్చటించాడు. అనంతరం వేదికపైకి వచ్చి తనదైన శైలిలో ప్రసంగించాడు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన క్రికెట్ లీగ్‌గా వెలుగొందుతున్న ఐపీఎల్‌లో భాగం కావడం సంతోషంగా ఉందని షారుఖ్ హర్షం వ్యక్తం చేశాడు. ఆ తర్వాత ప్రముఖ సింగర్ శ్రేయా ఘోషల్ తన గాత్రంతో ప్రేక్షకులను సమ్మోహనపరిచింది. హిందీ పాటలతో పాటు పుష్ప2 సినిమాలోని పాపులర్ సాంగ్ ..''సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామీ''.. తెలుగులో పాడటం విశేషం.ఆ తర్వాత స్టార్ హీరోయిన్ దిశా పటానీ హుషారైన స్టెప్పులతో అభిమానులను ఉర్రూతలూగించింది. ఆ తర్వాత టీమిండియా, ఆర్సీబీ సూపర్‌స్టార్ విరాట్ కోహ్లిని షారుఖ్ స్టేజీ మీదకు ఆహ్వానించాడు. కోహ్లితో ముచ్చటించిన అనంతరం.. కేకేఆర్ యువ తార రింకూ సింగ్‌ను కూడా వేదిక మీదకు పిలిచాడు. ముగ్గురూ కలిసి కాసేపు స్టెప్పులు వేశారు. అనంతరం బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీతో పాటు ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, కార్యదర్శి దేవజిత్ సైకియా, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్‌లను వేదిక మీదకు ఆహ్వానించగా... ఐపీఎల్ 18 కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.







EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com

## చెరువులు కుంటలను కబ్జాలకు పాల్పడితే ఎట్లా?

- రేపటి భవిష్యత్ తరాలకు మనుగడ కష్టమేనా ?
- చెరువులపై ఆధారపడ్డ కుటుంబాల పరిస్థితి ఏంటి?
- రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలను అరికట్టాలి
- ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి
- టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా



**రంగారెడ్డి జిల్లా, మహా :** కథాన్ చెరువు కట్టను తొలగించిన రియల్ ఎస్టేట్ సంస్థ యాజమాన్యం పై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని గోరెంకల నర్సింహ్మా అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, పోల్కంపల్లి గ్రామంలో నాగులమ్మ చెరువు నుండి కథాన్ చెరువు, బురుకుంట వరకు వేళ్లే కాలువను అక్రమంగా కబ్జాచేసి వెంచర్ చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపార యాజమాన్యం పై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి శిక్షించాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా, జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్ డిమాండ్ చేశారు. పోల్కంపల్లిలో ఆక్రమణకు గురైన కాలువను ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు, గౌరవ అధ్యక్షులు పూల యాదయ్య, మత్స్య సొసైటీ అధ్యక్షులు కావాలి లక్ష్మయ్య తదితరులతో కలిసి శనివారం గ్రామంలోని బురుకుంట కాలువ, కథన్ చెరువును సందర్శించారు. టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ.... కథన్ చెరువు కట్టను దేవరకొండ మూర్తి, పల్స లక్ష్మయ్య అక్రమంగా కబ్జా చేసి, పెద్ద కట్టను తొలగించి ఫ్రీకాస్ట్ తో గోడ ఎట్లా నిర్మిస్తారని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని, చెరువులను గుంటలను కబ్జా చేస్తూ, మత్స్యకార కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని ధ్వజమెత్తారు. రేపటి భవిష్యత్ తరాలకు మనుగడ లేకుండా, గొలుసుకట్టు చెరువులను కాలువలను ఎక్కడికక్కడ ధ్వంసం చేస్తూ వెంచర్లు వేస్తే, మనిషికి ప్రధానమైన నీటి ఆధారం లేకుండా పోతుందని తెలిపారు.

**అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి...**

ఇరిగేషన్ శాఖ, రెవిన్యూ అధికారులు వెంటనే కాల్వకు అడ్డుగా నిర్మించిన నిర్మాణాలను తొలగించేలా చర్యలు చేపట్టి, చెరువు కట్టను ఏదావిదిగా చేయాలన్నారు. చెరువు కట్ట ధ్వంసానికి పాల్పడిన వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే టీఎంకేఎంకేఎస్ అధ్వర్యంలో మత్స్యకారులను ఐక్యం చేసి ఫ్రీకాస్ట్ వాల్ నిర్మాణాన్ని పగలగోడతామని హెచ్చరించారు.

**కాల్వ మరమ్మతులకు నిధులు కేటాయించాలి...**

అదేవిధంగా నాగులమ్మ చెరువు నుండి బురుకుంట వరకు ఉన్న కాలువ మరమతులకు రూ 20 లక్షల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. హైడ్రా సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువులు కుంటలను కబ్జా చేసినవారిని పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

**రైతు కుటుంబాలకు జీవనాధారం...**

ఈ చెరువుల్లో నీళ్లు పుష్కలంగా ఉంటే ముదిరాజ్, మత్స్యకారుల కుటుంబాలు, రైతు కుటుంబాలు జీవిస్తారని, ఈ చర్యల వల్ల ఆకుటుంబాలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే కథన్ చెరువు కట్టను పున:నిర్మించాలని కాల్వలను మరమ్మత్తులు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాసుల పర్వతాలు, కట్టెల శంకరయ్య, కట్టెల రాములు, కావాలి రవి, కావాలి శివక్రిష్ణ, రైతు ప్రతాపరెడ్డి, కుమ్మరి వెంకటేష్, కావాలి గోవర్ధన్, నర్సింహ్మా, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**హుజూర్ నగర్, మహా :** అసంఘటిత కార్మికుల ఇందిరా పార్క్ మహాధర్నా చేపట్టిన కార్మికులను అక్రమ అరెస్టులతో కార్మికులలో వ్యతిరేకతను రాష్ట్ర ప్రభుత్వం మూటగట్టుకున్నదని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ లో శనివారం తెలంగాణ శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు భవన నిర్మాణ,హమాలీ, ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్,బీడీ కార్మికులకు సామాజిక భద్రత చట్టం,వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాల అమలు, కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే మహా ధర్నాకు బయలుదేరిన కార్మికులను అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. వెల్ఫేర్ బోర్డు స్కీములను పెంచాలని,వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలని,పెండింగ్ లో ఉన్న క్లైములకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మిక అడ్డాలో మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని, 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికులకు 5,000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమాలు ఆగమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల కష్టాలను గుర్తించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం జిల్లా నాయకులు చల్లా జయకృష్ణ ములకలపల్లి పద్మ మండల కార్యదర్శి షేక్ ముస్తఫా కంచుపాటి రాంబాబు నకిరికంటి అంజయ్య బుద్ధి నరసింహారావు కస్తాల శాంతయ్య కూరాకుల వీర నాగేశ్వరరావు నరేష్ గోపి సైదులు వెంకటేశ్వర్లు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి లో నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ

- ఫిల్టర్ బెడ్ల పరిధిలోని డివిజన్లలో సుడిగాలి పర్యటనలు
- ఫిల్టర్ బెడ్ల పరిధిలోని డివిజన్లలో సుడిగాలి పర్యటనలు
- పోచమ్మ మైదాన్ జంక్షన్ ప్రాంతం లో పరిశుభ్రత కు చర్యలు చేపట్టండి





**వరంగల్, మహా :** వేసవి లో నీటి సరఫరా పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. నీటి సరఫరా పంపిణీ తీరు పై క్షేత్ర స్థాయి లో శనివారం దేశాయి పేట ఫిల్టర్ బెడ్ తో పాటు పుప్పాలగుట్ట, చార్ బౌలి వాటర్ ట్యాంక్ లను సందర్శించి వాటి పరిధిలో గల డివిజన్లలో నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటిని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసవిలో నీటి ఎద్దడి లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని ఇందులో భాగంగా నగరం వ్యాప్తంగా 66 డివిజన్ లలో ప్రత్యేకంగా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. దేశాయిపేట ప్రతాప రుద్ర ఫిల్టర్ బెడ్ ఆకస్మికంగా సందర్శించిన మేయర్, 13,18, 19, 20, 21, 22, 23, 36 డివిజన్లలో నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకుని నీటి నాణ్యతను పరిశీలించారు. దేశాయిపేట ఫిల్టర్ బెడ్ పరిధి లో 57 లీకేజీ లు గుర్తించి, 39 అరికట్టడం జరిగిందని, మిగతావి కూడా త్వరలోనే అరికట్టడం జరుగుతుందని, 3 ప్రాంతాల్లో నీరు కలుషితం అవుతున్నట్లు గుర్తించి, 2 ప్రాంతాల్లో అరికట్టమని మరో ప్రాంతం లో అరికట్టనున్నామని అధికారులు తెలిపారు. అనంతరం పోచమ్మ మైదాన్ జంక్షన్ లో బల్దియా నిర్వహిస్తున్న ఈసేవా కేంద్రం లో ఆకస్మికంగా తనిఖీ చేసి పన్ను వసూళ్ల తీరు తో పాటు ఎల్ ఆర్ ఎస్ చెల్లింపుల తీరు ను ఆపరేటర్ అడిగి తెలుసుకొని నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించారు. మీ సేవ మొదటి అంతస్తును శుభ్రం చేయించి అందులో డివిజన్ లకు చెందిన శానిటరీ ఇన్స్పెక్టర్లు అర్బన్ మలేరియా సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆఫీసు ఏర్పాటు చేయాలని పబ్లిక్ టాయిలెట్ ప్రాంతాన్ని శుభ్రం చేయించి పూల కుండీలు ఏర్పాటు చేసి ఆ ప్రాంతం లో వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని పబ్లిక్ టాయిలెట్ కు పెయింటింగ్ వేయించాలని దాని మీద స్వచ్ఛ సర్వేక్షన్ కు చెందిన కొత్త ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరిక మేరకు, మేయర్ పుప్పాల గుట్ట వాటర్ ట్యాంక్ ను సందర్శించి ఇట్టి పరిధి లోని 34,35 డివిజన్లలో నీటి సరఫరా తీరును అడిగి తెలుసుకోగా, ఆదర్శ కాలనీ లోని 1 2 3 గల్లీలలోని చివరి ప్రాంతాలకు నీరు సరిగా అందడం లేదని తెలుసుకుని, నీటిని అందించడానికి ప్రత్యేకంగా బోరు వేసి మోటర్ ద్వారా నీటిని అందిస్తామని తెలిపారు. చార్ బౌలీ వాటర్ ట్యాంక్ ను సందర్శించి ట్యాంక్ పరిధి లో గల 24,25,26,27,34,35 డివిజన్లలో నీటి సరఫరా జరిగే తీరును అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉదయం 4:30 నుండే నీటి సరఫరా చేస్తున్నామని తెలుపగా మేయర్ అధికారులను అభినందించారు. చార్ బౌళి ట్యాంక్ ఆవరణ లో గల ప్రాంతాన్ని 23 రోజుల్లో శుభ్రం చేయడం తో పాటు వాటర్ ట్యాంక్ కు పెయింటింగ్ వేయించాలని టాయిలెట్ లు శుభ్రం గా ఉండేలా చర్యలు చేపట్టాలని ఎలక్ట్రికల్ సంబంధ మెటీరియల్ ను ముందు రూము లోకి తరలించాలని నర్సరీ ఏర్పాటు పైపులు అమర్చిన ప్రాంతం లో షెడ్డు వేసి డి ఆర్ సి సి అందులో నిర్వహించేలా చూడాలని మీ సేవా కేంద్రం వైపు నుండి డైరెక్ట్ గా డి ఆర్ సి సి కి చేరుకునేలా కాంపౌండ్ వాల్ నిర్మించాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

## జంక్షన్ సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేయండి

**హనుమకొండ, మహా :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను ఏప్రిల్ 14 నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కుడా వైస్ ఛైర్మన్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్ లతో కలిసి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిపై కుడా, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, తదితర



శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టా లన్నారు. జంక్షన్ చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడం, పచ్చదనం కోసం లాన్, మొక్కలు నాటడం, హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం, డ్రైనేజ్ నిర్మాణం, తదితర పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగాలి

- రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు
- ట్రాకింగ్ సిస్టం పక్కాగా ఉండాలి
- సన్నాహక సమావేశంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ, మహా :** రబీ సీజన్ 2024. 25కి సంబందించి ధాన్యం కొనుగోలు పైన శనివారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో వివిధ శాఖలకు చెందిన అధికారులతో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసారు.

**ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ**

రబీ 2024.25 సంవత్సరం కి సంబందించి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. రైతులు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. గతంలో ఎలాంటి ఇబ్బందులు రాలేదని ఈసారి కూడా అలాగే సాఫిగా ధాన్యం కొనుగోలు జరగాలని తెలిపారు. జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొత్తం 3,75,453 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేయగా, అందులో 2,35,954 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు ఇందులో 62013 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, దొడ్డు రకం 1,73,941 మెట్రిక్ టన్నులు సేకరించాలని అంచనా వేశామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 119 కేంద్రాలు, దొడ్డు ధాన్యం సేకరణకు 181 కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో 134కేంద్రాలు, ఐకెపి 164, డీసీఎంఎస్ ద్వారా 2, మొత్తం 300కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్నిమౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంట విక్రయ విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం కేంద్రాలకు వచ్చినప్పటి నుండి కొనుగోలు ప్రక్రియ అయిపోయి మిల్లులకి పోయేంత వరకు ప్రతి కొనుగోలు నిర్వాహకులు ట్రాకింగ్ సిస్టం ను పక్కాగా మెయింటైన్ చేయాలన్నారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఒకే దగ్గర కాకుండా కాస్త దూరం లో పెట్టుకొని ధాన్యం కలవకుండా చూడాలన్నారు వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు జరపాలని, తద్వారా వారికి త్వరితగతిన చెల్లింపులు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటవెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదవెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, రైతులు దళారులకు ధాన్యం కట్టబెట్టి మోసపోకుండా, ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**సిఎంఆర్ గురించి కలెక్టర్ మాట్లాడుతూ...**

ఖరీఫ్ 2024.25 కి సంబందించి ప్రభుత్వంకి అప్పగించాలిసిన బియ్యాన్ని త్వరగా ఇవ్వాలని మిల్లర్లకు సూచించారు. ఈ సమావేశం లో ఆర్డీఓ గోపిరామ్, డి ఆర్డీ ఓ వసంత, డి ఎమ.సివిల్ సప్లై హతీరామ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, కో ఆపరేటివ్ అధికారి రాజేందర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నరేందర్ జిల్లా లోని రైస్ మిల్లర్లు, డి.పి.ఎమ్, రవాణా శాఖ అధికారి, మార్కుఫెడ్ డీఎమ్, ఏ ఈ ఓ, గన్ని గోదాం ఇంచార్జిలు, తదితరులు పాల్గొన్నారు

## జీతాలు లేక ఇబ్బంది పడుతున్న ఈ పంచాయతీ ఆపరేటర్లు



**హుజూర్ నగర్,మహా :** హుజూర్ నగర్ నియోజక వర్గ వ్యాప్తంగా 7 మండలాల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న సుమారుగా 21 మంది ఈ పంచాయతీ ఆపరేటర్లకు సుమారు 2 నెలల నుండి జీతాలు అందక చాలా ఇబ్బంది పడుతున్నారని మరియు చాలి చాలని జీతాలు అందులో నెల నెల జీతాలు వస్తేనే కుటుంబం గడవటం చాలా కష్టంగా ఉందని మరి 2 నెలల నుండి జీతాలు రాకపోవడంతో దయనీయ పరిస్థితుల్లో కుటుంబం భారంగా మారుతుందని ప్రభుత్వం వారు ఇట్టి విషయమై గమనించి త్వరతిగతిన జీతాలు ఇవ్వాలని ఈ పంచాయతీ ఆపరేటర్లు, ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

- నగర మేయర్ గుండు సుధారాణి.. పట్టణ ప్రణాళిక అధికారులతో ఎల్ఆర్ఎస్, నాలాల విస్తరణ, పలు అంశాల పై సమీక్షించిన మేయర్

**వరంగల్, మహా :** రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ప్లాట్లు లేఔట్ల క్రమబద్ధీకరణ సువర్ణ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి సూచించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పురోగతి, నాన్ కమర్షియల్ గా అనుమతి పొంది కమర్షియల్ గా వినియోగిస్తున్న భవనాల గుర్తింపు, నాలాల విస్తరణ, ఎన్క్రోచ్మెంట్ల తొలగింపు తదితర అంశాలపై పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్న ప్లాట్ల, నాన్ లే అవుట్ లకు ఈనెల 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25% రాయితీకి అవకాశం కల్పించిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాట్ల కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా ఈ నెల 31 తేదీలోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25% రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణ అవకాశాన్ని చేసుకోవాలని ప్రజలను కోరారు. ఎల్ ఆర్ ఎస్ కొరకు ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కొరకు సంబంధించి ఏదైనా సలహా కోసం జి డబ్ల్యు ఎం సి వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పది హెల్ప్ డెస్క్ లలో సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.



కేవలం ఎనిమిది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం సాగించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని మేయర్ కోరారు. అర్హులైన వారికి ఆర్పీల ద్వారా ప్రతిరోజు ఫోన్ ద్వారా గుర్తు చేస్తూ వారిలో అవగాహన పెంచి ప్లాట్లు క్రమబద్ధీకరణ చేసుకునేలా చూడాలన్నారు. క్రమబద్ధీకరించని ప్లాట్లల్లో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని తెలిపారు. జిడబ్ల్యూఎంసీ పరిధిలో లక్ష ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రాగా 68 వేలు ఆమోదం పొంది, 3 వేల మంది ఫీజు కట్టారని, 1200 మందికి ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు ఇవ్వడం జరిగిందన్నారు. బల్దియా వ్యాప్తంగా గృహ వినియోగానికి అనుమతులు పొంది కమర్షియల్ గా వియోగించుకుంటున్న భవనాలను నియమించిన బృందాల ఆధ్వర్యంలో గుర్తించి వాటి పన్నును రివైజ్ చేయాలని, ఖాళీ స్థలాలపై పన్ను విధించాలని, మేయర్ ఈ సందర్భంగా అధికారులను కోరారు.

## సమాజ శ్రేయస్సు కోసం రంజాన్ ఉపవాస దీక్షలు

### మాజీ ఎమ్మెల్యే వంశీచందర్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా, మహా :** కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా జాంగిర్ బాబా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే. సమాజ శ్రేయస్సు కోసం రంజాన్ ఉపవాస దీక్షలు చేయడం ఎంతో గొప్ప విషయమని, నెల రోజులపాటు కఠిన ఉపవాసాలు చేస్తూ ఆధ్యాత్మిక తత్వాన్ని పెంపొందించుకోవడం సంతోషకరమైన విషయమని, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం, కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జాంగిర్ బాబా ఇచ్చిన ఇఫ్తార్ విందుకు, ముఖ్య అతిథిగా హాజరైన కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొనడం జరిగింది.



## జిల్లాలో విస్తృతంగా హోటళ్లపై టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు






- తుర్కయంజాల్ తులిప్స్ గ్రాండ్ హోటల్లో తనిఖీలు
- హోటల్లో కుళ్ళిన ఆహార పదార్ధాల గుర్తింపు
- కుళ్ళిన పదార్థాలతో రుచికరమైన వంటకాలు తయారు
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**రంగారెడ్డి జిల్లా, మహా :** రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందం రంగారెడ్డి జిల్లాలోని హోటల్స్ లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఆహార భద్రత అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించగా ఆయన వివరిస్తూ.. ఈనెల 21 శుక్రవారం రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందం విస్తృతంగా పర్యటించి జిల్లాలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని, హోటల్ తులిప్స్ గ్రాండ్ లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో వంట చేసే ప్రదేశం మరియు నిల్వ చేసే ప్రాంగణంలో అపరిశుభ్ర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. చెత్తబుట్టను తెరిచి ఉంచడం మరియు వంట చేసే ప్రాంతానికి సమీపంలో ఉంచడంతో దానిలోని దోమలు ఈగలు ఇతర కీటకాలు మిగతా ఆహార పదార్థాలపైకి చేరుతాయని అన్నారు.

**కాలం చెల్లిన కుళ్ళిన పదార్థాలు**

హోటల్ స్టోర్ రూంలో కాలం చెల్లిన పుట్టగొడుగులు, కీటకాలు సోకిన ఐస్‌క్రీమ్‌లు, పురుగు పట్టిన గసగసాలు ఉన్నట్లు గుర్తించారు. ఫ్రిడ్జ్ లో ఎక్కువకాలం నిల్వ ఉంచిన మాంసం పూర్తిగా కుళ్లిపోయినట్లు గమనించారు. చెడిపోయిన మాంసం సుమారు 96కిలోలు, క్రీములు సోకిన ఐస్‌క్రీమ్‌లు రూ. 2500 విలువైనవిగా మరియు కాలం చెల్లిన పుట్టగొడుగులు 10 ప్యాకెట్లు నిల్వలు చేయబడ్డాయన్నారు. కుళ్ళిన పదార్థాలతో రుచికరమైన వంటకాలు... ఎక్కువ కాలం నిల్వ ఉంచడంతో పదార్థాలు కూలిపోవడం జరుగుతుంది. వంటకు వాడే నూనె పదే పదే వాడటం, ఇలాంటి చెడిపోయిన, కుళ్ళిన పదార్థాలతో మంచి మసాలలు దట్టించి, రుచికరమైన వంటకాలు తయారు చేసి, హోటల్ కు వచ్చిన కస్టమర్లకు సర్వ్ చేస్తారు. ఇలాంటి ఆహార పదార్థాలు తినడంతో ప్రజలు రోగాల బారిన పడడం జరుగుతుందన్నారు. నాసిరకమైన ఆహార పదార్థాలు తయారుచేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని హోటల్ యజమాన్యంపై మండిపడ్డారు.

**హోటల్లో సరైన డ్రైనేజీ సిస్టం లేదు...**

వంటగదిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదని గుర్తించడం జరిగిందన్నారు. వంట ఉండడానికి వాడిన సామాగ్రి శుభ్రపరిచే సమయంలో వాడిన మరుగునీరు బయటికి వెళ్లడానికి సరైన డ్రైనేజ్ సిస్టం లేదని టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. తెగులు నియంత్రణ మరియు ఇతర రికార్డులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ అందుబాటులో లేరని తెలిపారు.

**కస్టమర్లను ఆకర్షించే హోటల్ యాజమాన్యం**

**హోటల్ భవన ముఖచిత్రాన్ని సుందరంగా ఎలివేషన్ చేసి ప్రజలను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. లోపల రంగుల రంగుల లైట్లతో మిరిమిట్లు గొలిపేలా ఉంటుంది. కానీ వంటశాలలోనీ పదార్థాలు కాలంచెల్లిన, కుళ్ళిన మాంస పదార్థాలు, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు ఇవి ఏవి కూడా కస్టమర్లకు తెలియవు. ఇది అణువుగా చూసి హోటల్ యాజమాన్యం ఇష్టానుసారంగా కుళ్ళిన పదార్థాలతో, రుచికరమైన వంటకాలు తయారు చేసి సర్వ్ చేయడం జరుగుతుంది.**



# చేనేత బడ్జెట్ సవరించాలని కార్మికుల నిరసన

**చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికూమార్**

**మోత్కూరు, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని చేనేత సంక్షేమానికి, హామీల అమలుకు ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులు ఏ మూలకు సరిపోవని, వెంటనే సవరించి తగిన నిధులు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికూమార్ డిమాండ్ చేసారు. మోత్కూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వినతి పత్రం ఇచ్చి నిరసన తెలపడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఉపాధి కల్పిస్తామని, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నేతన్న కుటుంబాలను ఆదుకుంటామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి, హామీల అమలుకు దాదాపు రెండు వేలకోట్ల రూపాయలు కేటాయించ వలసిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేవలం, రూ 371 లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని, ఈ కొద్దిపాటి బడ్జెట్ తో ఇచ్చిన హామీలు ఎట్లా అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. అధికారం కోసం హామీలు ఇవ్వడం తప్ప, కార్మికులకు ఉపాధి కల్పించి సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలనే చిత్త శుద్ధి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో కార్మికులను ఆదుకోవలసిన భాద్యత ప్రభుత్వం పై ఉందని, వెంటనే బడ్జెట్ సవరించి ఇచ్చిన హామీల అమలుకు కావలసిన నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, చేనేత నాయకులు పసునూరి యాదయ్య, తాటి లక్ష్మణ్, రేగోటి శ్రీనివాస్, పసునూరి రమేష్, రవి, పోచం నర్సింహా, జెల్ది సోమయ్య, తవిటి హరినాద్, గుర్రం అంబదాస్, తదితరులు పాల్గొన్నారు,

## ముస్లీం సోదరులకు కొత్త జయపాల్ రెడ్డి కానుక



**కరీంనగర్, మహా:** మైత్రీ గ్రూప్ ఛైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మంగపేట గ్రామంలో సుమారుగా 150మంది ముస్లీం సోదరులు ఉంటారు. అయితే గత 12సంవత్సరాల క్రితం వీరు ఒక మజీద్ ను నిర్మించుకున్నారు. కాగా ఆ మజీద్ లో వారు ప్రార్థనలు నిర్వహించుకోడానికి ఎలాంటి సౌండ్ సిస్టమ్ లేదు. ఈ విషయాన్ని మజీద్ కమిటీ సభ్యులు మైత్రీ గ్రూప్ ఛైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కొత్త జయపాల్ రెడ్డి, దాదాపు 25,000 రూపాయలతో పూర్తి మైక్ సౌండ్ సిస్టంను కొనుగోలు చేసి ముస్లీం సోదరులకు కానుకగా ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కొత్త జయపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో మంగపేట మజీద్ కమిటీ సభ్యులు, జయపాలన్న మిత్ర మండలి సభ్యులు పాలోన్నారు.

# జిల్లాలో వనగండ్లు ఈదురుగాలులతో కురిసిన వర్షం

- ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం.. మహేశ్వరం ఇబ్రహీంపట్నం ప్రాంతాలలో భారీ వర్షం

**అకాల వర్షా లతో ఆందోళన చెందుతున్న రైతులు**





**రంగారెడ్డి జిల్లా, మహా :** జిల్లాలో ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం. శనివారం తెల్లవారుజామున చెదురు ముదురు జల్లులతో కూడిన వర్షం కురవగా, పొద్దంతా ఎండ తీవ్రంగా ఉండి, సాయంత్రం జిల్లాలోని అన్ని మండలాల్లో భారీ వర్షం కురిసింది. ఈ అకాల వర్షాలతో పలుచోట్ల భారీగా వనగండ్లతో కూడిన వర్షం పడింది. మరికొన్ని ప్రాంతాలలో ఈదురుగాలులతో బీభత్సం సృష్టిస్తూ వర్షం పడింది.

**ఒకసారిగా చల్లబడిన వాతావరణం**

జిల్లావ్యాప్తంగా చల్లబడిన వాతావరణానికి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా భానుడి తాపానికి తట్టుకోలేక బెంబేలెత్తిపోయారు. తీవ్ర వేడి కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో చాలావరకు ప్రశాంతతో కూడిన వాతావరణం కనబడింది.

**అకాల వర్షాలతో రైతులకు ఇబ్బందులు**

ఈ అకాల వర్షాలతో రైతులు ఒక విధంగా సంతోషం వ్యక్తం చేసిన, మరోపక్క ఆందోళన చెందుతున్నారు. వరి పంటలు చేతికి వచ్చే సమయంలో, ఇలాంటి అకాల వర్షాలు నష్టాన్ని చేకూర్చే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ విధంగా అకాల వర్షాలు కురిస్తే పంటలు నేలరాలే అవకాశం ఎక్కువగా ఉంటుందని రైతులు వాపోతున్నారు.

**రహదారుల దిగ్బంధం**

నిన్న సాయంత్రం కురిసిన వర్షానికి శ్రీశైలం జాతీయ రహదా రిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వనగండ్లు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కారణంగా వాహనదారులు రోడ్డుకి ఇరువైపులా నిలుపుకోవడం జరిగింది. దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నాగార్జునసాగర్ హైవేలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

## కళాకారునికి కుటుంబానికి చేయూత



**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సురభి కళాకారుని కుటుంబానికి చెందిన వ్యాపారవేత్త, సామాజిక సేవకులు పల్లెర్ల వెంకన్నగుప్తా చేయూతనిచ్చారు. నార్కట్ పల్లికి చెందిన విజయభారతి వ్యవస్థాపకులు (సురభి కళాకారులు) వనారుసు దామోదర్ రావు ఇటీవల మృతి చెందారు. మోత్కూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ ద్వారా విషయం తెలిసి స్పందించిన దాత పల్లెర్ల వెంకన్న, రామలింగేశ్వర ఆలయ ఆవరణలో కళాకారుని కుటుంబ సభ్యులు నిరంజన్, ఉపేందర్, సురేష్ లకు క్వింటాలు బియ్యం, రూ.5 వేలు నగదు అందజేశారు. తమకు సాయం అందజేసిన దాత వెంకన్నకు కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుండగోని రామచంద్రుగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, దేవినేని అరవింద రాయుడు, గుండు శ్రీను, ఉయ్యాల అంజయ్య, పాలోజు శేఖర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మహా :** పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కరీంనగర్ ముఖరంపురలోని ప్రభుత్వ పురాతన పాఠశాల, వాణినికేతన్ పాఠశాల, మంకమ్మతోటలోని ధన్గర్ వాడి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యులేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన అనంతరమే అనుమతించాలని తెలిపారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.

## మాజీ సర్పంచ్ ముందస్తు అరెస్ట్



**హుజూర్ నగర్, మహా:** యాతవాకిళ్ల గ్రామ మాజీ సర్పంచ్ కోలాహలం లక్ష్మీ నరసింహ రాజును పోలీసులు శనివారం వారి గృహంలో ముందస్తు అరెస్టు చేశారు.ఇట్టి విషయంలో వాడు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మాజీ సర్పంచులకు ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులు మేము పదవి నుండి దిగిపోయి 2 సంవత్సరాలు కవస్తున్న ఈ ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వక కాలయాపన చేస్తుండడంతో రాష్ట్ర సర్పంచ్ ల కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న తరుణంలో మఠంపల్లి పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని వారు తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించిన చాహాత్ బాజ్ పాయ్





**కరీంనగర్, మహా:** స్మార్ట్ సిటి ప్రాజెక్టులలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాల పనితీరును పూర్తి స్థాయిలో పరిశీలించామని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో శనివారం రోజ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ గో లైవ్ ను ప్రారంభం చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో విధులు నిర్వర్తించే ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కమాండ్ కంట్రోల్ నగర ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందా లేదా... అన్న కోనంలో ఏజెన్సీ వారిని వివరాలు అడిగితెలుసుకున్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సిస్టమ్ లో అన్ని ప్రాజెక్టుల ఇన్ స్టాలేషన్ పూర్తి చేసినందుకు టీంను అభినందించి... కమాండ్ కంట్రోల్ సెంటర్ పని తీరును పరిశీలించారు. ఏజెన్సీ అధికార సిబ్బంది కి పలు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్య అతిథిగా సెంటర్ ను విజిట్ చేసిన... కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ కి సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ సంధర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... నగర ప్రజల కోసం స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. అందులో అన్ని ప్రాజెక్టులను ఇన్ స్టాలేషన్ చేసి... వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ లో నగర వ్యాప్తంగా 24 జంక్షన్ లలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సిగ్నల్ ఏర్పాటు చేయడంతో పాటు నగరంలో వివిధ చోట్ల 335 సర్వలెన్స్ కెమెరాలు, 350 ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్ కెమెరాలు, 10 ఎన్విరాన్మెంటల్ సెన్సార్స్, 10 వీఎండీలు, 24 జంక్షన్ లలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, 24 లోకేషన్స్ లో ఫ్రీ వైఫై, సాలిడ్ వేస్టు మేనేజ్మెంట్ సిస్టమ్ ను కమాండ్ కంట్రోల్ అనుసందానం ద్వారా సేవలు ఇస్తున్నట్లు తెలిపారు. వాటి పని తీరు వివరాలను స్వయంగా పరిశీలించి ఏజెన్సీ అధికారులకు ఆదేశాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాండ్ కంట్రోల్ ప్రతినిధులు నాగేశ్వర్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 30 నుండి సన్న బియ్యం పంపిణీ



**కాటారం, మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉగాది కానుకగా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో మార్చి 30వ తేదీ నుండి రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ తెలిపారు. జిల్లాలో 12 మండలాల్లో 277 రేషన్ షాపులుండగా 1,23,717 రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలో ఒక వ్యక్తికి 6 కిలోల చొప్పున 2,240 టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మహాదేవపూర్, చిట్యాల ఎం ఎల్ ఎస్ పాయింట్ల నుండి శనివారం నుండి బియ్యం రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా ప్రారంభించినట్లు తెలిపారు.

**సన్న బియ్యం పంపిణీతో ప్రజలకు లబ్ధి**

ఎట్ట కేలకు రేషన్ షాప్ ల ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో ఈ పథకం లక్ష్యం నెరవేరబోతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే సన్న బియ్యం ఎప్పటినుండి పంపిణీ చేస్తారా అని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

**అకాల వర్షా లకుపంట నష్టపోయిన రైతులకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసా**



**కరీంనగర్, మహా :** కొత్తపల్లి : రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులు అధైర్య పడోద్దని ప్రభుత్వం ఆదుకుని అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో అకాల వర్షం ముంచెత్తి మొక్కజొన్న,మామిడి పంటతో పాటు కూరగాయల పంటలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లిందని చాలాచోట్ల వ్యవసాయ మార్కెట్లలో ఆరబోసిన ధాన్యము కొ ట్టుకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని.. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిహారం అందే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు..కొత్తపల్లి మండలంలో 200ఎకరాల్లో మొక్కజొన్నసాగు చేయబడిందని కొన్నిచోట్ల పంటను రైతులు హా ర్వెస్టింగ్ చేశారని నిన్న కురిసిన అకాల వర్షానికి సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు.. మొన్నటి వరకు నీటి ఎద్దడితో వరి పంటకు నష్టం వాటిల్లిందని మరో 10రోజుల్లో చేతికి వచ్చే మొక్కజొన్న పంట ప్రకృతి కన్నెర్ర చేయడంతో గాలివాన బీభత్సానికి మొక్కజొన్న సైతం నేలవాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. కరీంనగర్ నియోజకవర్గంలో నష్టపోయిన పంటలకు అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం ఇప్పించేందుకు కలెక్టర్ మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వాలు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పట్టించుకోలేదని కేవలం పర్యటనలకే పరిమితమై హామీలు ఇచ్చి ముఖం చాటేసారని ఎద్దేవ చేశారు రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.. అకాల వర్షాలతో కౌలు రైతు విలవిలలాడుతున్నాడని ఎకరాకు 25000 కౌలు చెల్లించడంతోపాటు 40,000 వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వెల్లడించారు..ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి , కొత్తపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్ మాజీ ఉప సర్పంచ్ ఎర్రం కనక రెడ్డి కొత్తపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జేరిపోతుల వాసు చిట్కూరి బీరయ్య బేతిసుధాకర్ రెడ్డి వెన్నం రజిత రెడ్డి సంధి తిరుపతిరెడ్డి కాశెట్టి శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నం రజిత రెడ్డి మాడుగుల మమత, శ్రీమతి రెడ్డి,చెప్యాలరాజిరెడ్డి, సిరి శెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## పరారీలో ఉన్న ముద్దాయి అరెస్టు



**హుజూర్ నగర్, మహా :** హుజూర్ నగర్ నియోజక వర్గ కేంద్రంలో బాదితురాలి పై అత్యాచారం, కిడ్నాప్,ఆ పై గాయపర్చి, వేదించి, నిర్భందించిన కేసులో తప్పించుకొని తిరుగుచున్న మూడో వ్యక్తి అగు A2 లచ్చిమాళ్ల హరీష్ వయసు (31)తండ్రి నాగేశ్వరావు కులం మాల వృత్తి కార్ డ్రైవర్ తిలక్ నగర్ కాలనీ హుజూర్ నగర్ అను అతనిని శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనదనీ సిఐ.చరమంద రాజు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 18.03.2025 రోజున మద్యాహ్నం సమయంలో బాదితురాలు ఆమె నేరస్తురాలైన రోజా ఇంటి వద్ద రాగా,అక్కడే ఉన్న నేరస్తులైన ప్రమోద్ కుమార్, హరీష్, రోజా ముగ్గురు బాదితురాలిని బలవంతంగా AP16 DA5280 నెంబర్ గల కార్ లో ఎక్కించుకొని రిజిస్ట్రేషన్ ఆఫీస్ వెనుక గల నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లి, ప్రమోద్ కుమార్, హరీష్ లు బాదితురాలిని శారీరకంగా కలవమని లేకపోతే వారి వద్ద ఉన్న ఫోటోలు, వీడియోలు బయటపెడతామని బెదిరించగా అందుకు బాదితురాలు నిరాకరించడంతో రోజా, ప్రమోద్ కుమార్, హరీష్ ముగ్గురు అమెను బాగా కర్రలతో కొట్టి, ఆమె బట్టలను చింపి వారికి సహకరించకపోతే చంపుతామని బెదిరించిన కేసులో శుక్రవారం రోజున నూకతొట్టి ప్రమోద్ కుమార్, రోజా ను అరెస్టు చేయగా, తప్పించుకొని తిరుగుచున్న లచ్చి మల్ల హరీష్ ను శనివారం మద్యాహ్నం అతను ఇంటి వద్ద ఉండగా పట్టుబడ్డాడు.

# 30 ఇయర్స్ ఇండస్ట్రీ.. నన్నెవడ్రా ఆపేది?





- బరితెగించిన ఇసుక మాఫియా ముఠా
- అక్రమాలపై సమాచారం ఇచ్చిన వ్యక్తిపై దాడి
- శృతిమించిన ఇసుక మాఫీయా.. దౌర్జన్యం
- అనుచరులతో దాడులు బాధితుడి ఆవేధన
- ప్రాణహాని ఉందని బాధితుడు జర్నప్ప ఫిర్యాదు

**రంగారెడ్డి జిల్లా, మహా :** 30 ఇయర్స్ ఇండస్ట్రీ నన్నెవడ్రా ఆపేది.. అడిగేది....తాండూరులో రోజు రోజుకు ఇసుక మాఫియా ఆగడాలు శృతిమించి పోతున్నాయి. అక్రమ ఇసుక రవాణాపై పోలీసులకు సమాచారం అందించిన వ్యక్తిపై, ఇసుక మాఫియా దౌర్జన్యానికి పాల్పడిన సంఘటన వికారాబాద్ జిల్లా, తాండూరు మండలంలో చోటు చేసుకుంది. బాధితుడు జర్నప్ప విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని వీర్ శెట్టిపల్లి గ్రామంలోని కాగ్నానది నుంచి, శుక్రవారం అర్ధరాత్రి యాలాల మండలంలోని అగ్గనూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి, తన అనుచరులతో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేపట్టారు. ఈ అక్రమ ఇసుక రవాణాపై వీర్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన ఫిరంగి జర్నప్ప అనే వ్యక్తి డయల్ 100తో పాటు, కరణ్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని పోలీస్టేషన్ కు తరలించారు. అక్రమంగా ఇసుక తరలించిన విషయాన్ని పోలీసులకు సమాచారం అందించిన తనపై, అగ్గనూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భీమప్ప తన అనుచరులో దాడి చేయించారని బాధితుడు జర్నప్ప ఆరోపించారు. ఆయనే గత 30 ఏండ్లుగా కాగ్నా నది నుంచి అక్రమంగా ఇసుక రవాణా సాగిస్తున్నారని ఆరోపించారు. దాడి తరువాత ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని శనివారం కూడా కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి దాడిచేసిన వారిపై ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తనపై అగ్గనూర్ గ్రామ మాజీ సర్పంచ్ భీమప్ప, అనుచరుల నుంచి తనకు ప్రాణహాని ఉందని మీడియా ముందు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై తనకు న్యాయం జరిగేలా చూడాలని తాండూరు డీఎస్పీ కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు.



## పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు


**జనగామ మహా :** పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా స్థానిక ST. మేరీస్ స్కూల్, ధర్మకంచ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలని శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా చూసి..విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు.

## రక్తదాన శిబిర బ్రోచర్ ఆవిష్కరణలో కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, మహా :** ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం ఎంతో అవసరమని, రక్తదానం మహోన్నత కార్యమని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ అన్నారు.భరతమాత ముద్దుబిడ్డలు, ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్ ,రాజ్ గురువు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నటువంటి రక్తదాన శిబిర బ్రోచర్ ను శనివారం రోజున కరీంనగర్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ యువత ను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమ సమయంలో యువతకు దేశ భక్తి, ప్రజల పట్ల గౌరవం , పేదవారికి సహాయం చేయాలనే మంచి గుణాలు ఉండేవని, ఆ గుణముతోటే వాళ్లు మహా పురుషులయ్యారన్నారు.కానీ నేటి యువత మహానుభావుల యొక్క త్యాగాలను సేవలను స్ఫూర్తిని ప్రేరణను పొందడం లేదని, చెడు నాగరికతకు చెడు అలవాట్లకు, బానిసలై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి



**రంగారెడ్డి జిల్లా, మహా :** భారత స్వాతంత్ర సమరయోధులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరిస్మారక కేంద్రంలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికాంబాన్ని ముద్దాడిన యువకిశోరాలు భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ లని అన్నారు. బ్రిటిష్ వలస సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని అందరికీ కూడు, గుడ్డ, నీడ, విద్య, వైద్యం అందరికీ అందాలని వాటికోసం పోరాటం చేశారని అన్నారు. వారి స్ఫూర్తితో దేశవ్యాప్తంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ పోరాడుతున్నాయని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్నాయన్నారు. విద్యారంగాన్ని కాషాయకరించాలని కుట్రలో భాగంగానే నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చాయన్నారు.

## పలుకుటుంబలకు..మార్కెట్ చైర్మన్ పరామర్శ



**తొర్రూరు, మహా :** తొర్రూర్ మండలంలో మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచ్ సంతోష్ తండ్రి మరణించిన విషయం తెలుసుకుని, ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. కుటుంబానికి తగినంత మద్దతుగా నిలిచేందుకు తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, దుఃఖ సమయంలో ప్రజలతో ఉండటం సమాజ సేవకుల బాధ్యత అని తెలిపారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు,పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.